
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:221 హైదరాబాద్, శుక్రవారం, 7 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00



ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది.

కాగా, మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు.అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు.

## అంబర్ పేటలో మంత్రి పొన్నం పర్యటన

హైదరాబాద్

అంబర్పేట నియోజకవర్గం లో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. అంబర్పేట నియోజకవర్గం లో బాగ్ అంబర్పేట్, నల్లకుంట, బర్కత్ పుర ప్రాంతాల్లో 4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ , అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ ,పలువురు నేతలు ,అధికారులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబర్పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్పేట ఇంచార్జ్ రోహిన్ రెడ్డి ప్రతిపాదనలతో అంబర్పేట నియోజకవర్గం సంబంధించి దాదాపు 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నాం. వీలైనంత తొందరలో పని పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. భవిష్యత్తులో నియోజకవర్గానికి సంబంధించి ఏ సమస్య ఉన్న పెద్దల ద్వారా తెలుసుకొని పరిష్కరింప చేస్తా. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకు పోతుంది. మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,కొత్త రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం , ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ , మహిళలకు వడ్డీ లేని రుణాలు, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం. అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో బి.అర్.ఎస్.10 సంవత్సరాల పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని అన్నారు. ఒక సంవత్సర కాలంలో పాత ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం . ప్రజల ఆకాంక్షల కనుగుణంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతూ అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నాం. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం పక్షాన రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం. బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు, వరదలు వచ్చినప్పుడు సహకరించలేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు సహకరించడం లేదు. మనం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారు. కిషన్ రెడ్డి గారిని కోరుతున్నాం .. ఫెడరల్ సిస్టం లో ప్రభుత్వాలను గత పది సంవత్సరాలు అడగలేదని తప్పించుకున్నారు. మా ముఖ్యమంత్రి మంత్రులు మేము అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులు ఇవ్వాల్సిందే నని అన్నారు.

బరాబర్ అడుగుతా. రాష్ట్రానికి అన్యాయం చేస్తే పరిస్థితి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పి కొడతం. ఈ దేశంలో ప్రజాస్వానిక విధానం



ద్వారా తెలంగాణకు సరైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అడ్డుపడుతున్న వారు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా అభివృద్ధికి సహకరించాలని మంత్రులుగా కోరుతున్నామని అన్నారు.

## మద్యం మత్తులో యువకుడి హత్య

సికింద్రాబాద్..

చిలకలగూడ పిఎస్ పరిధిలో నగేష్ అనే యువకుడు హత్య కు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో నగేష్ ను చెక్క కర్రతో కొట్టి నర్సింగ్ హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి తరుణి సూపర్ మార్కెట్ సమీపంలో పెళ్లి ఊరేగింపు జరుగుతున్న క్రమంలో బ్యాండ్ మేళం వాయించే నలుగురు యువకులు మద్యం సేవించారు. ఉప్పరబస్తీ ప్రాంతానికి చెందిన నాగేష్, నర్సింగ్ తో పాటు మరో ఇద్దరు స్నేహితులు మద్యం సేవించిన అనంతరం వారి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మాట మాట పెరగడంతో క్షణికావేశంలో నర్సింగ్ చెక్క కర్రతో నగేష్ పై దాడికి పాల్పడ్డాడు. నగేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అతని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు నగేష్ ను చంపిన నర్సింగ్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో చిక్కుకున్న 8 మంది జాడ కోసం కేరళ జాగిలాలు



%అమ్రాబాద్: నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మంది జాడను గుర్తించేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఇందుకోసం కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో రెండు క్యాడవర్ జాగిలాలను తీసుకువచ్చారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్.. విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. 8మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన బురద, మట్టిని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు.మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోల సేవలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్‌వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది. సీఎం రేవంత్‌రెడ్డి టన్నెల్‌ను సందర్శించిన సమయంలో అవసరమైతే రోబోలను వినియోగిస్తామని ప్రకటించారు.

## కేంద్ర మంత్రి జైశంకర్ పై దాడికి యత్నం

లండన్‌భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జై శంకర్ పై దాడి యత్నం జరిగింది. లండన్ లో అయన కారు దగ్గరకు వచ్చిన యువకుడు దాడికి ప్రయత్నించాడు. ఇది ఖలిస్థానీ మూకల దుశ్చర్య అని అనుమానిస్తున్నారు. దాడికి దిగిన ఆగంతకుడు భారత జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. లండన్ పోలీసులు



వెంటనే అప్రమత్తమై వెంటనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. భద్రతా లోపం కారణంగా ఈ ఘటన జరిగినట్లు సమాచారం.అంతకుముందు కేంద్ర మంత్రి పాల్గోన్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొంతమంది చేరుకుని నినాదాలు చేసారు.

=====================

## వ్యూహాల్లో కిషన్... మండలి ఎన్నికల్లో స్వీప్...

హైదరాబాద్, మార్చి 6,

ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్ధతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు” అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు.

తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. చేధించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయిపప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే



కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.

మొదటి నుంచి కనిపించిన పోటీ

## రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. "ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది. అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు. అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు. అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగదారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు,

# వివేకా హత్య కేసు మరో సాక్షి మృతి

కడప, మార్చి 6

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

# రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

కడప, మార్చి 6, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు. గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు. రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు. ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ (విభజన) కోసం 46,918 దరఖాస్తులు, కుటుంబ సభ్యుల యాడింగ్ (కార్డులో చేర్చడం) కోసం 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588 దరఖాస్తులు, అడ్రస్ మార్పు కోసం 8,263 దరఖాస్తులు, సరెండర్ కోసం 685 దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

# కలిసి పని చేశారు...

## ఊహించనంత మెజార్టీలు సాధించారు

విజయవాడ, మార్చి 6, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమికి ఎదురనేది కనిపించడం లేదు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థులు ఊహించనంత మెజార్టీ సాధించారు. ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై రాజశేఖరం పేరాబత్తుల గెలుపొందారు. మొత్తంగా 77,461 ఓట్ల మెజారిటీ తో ఘనవిజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఆయన విజయం సాధించారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఏడు రౌండ్లు పూర్తయ్యేసరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉన్నాయి. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయినప్పటికీ విజయానికి కావాల్సిన 51 శాతం లభించడంతో విజేతగా ప్రకటించారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణరావుపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారు. వైసీపీ బరిలో నిలబడలేదు కానీ టీడీపీ అభ్యర్థుల్ని ఓడించడానికి ఇతరులకు మద్దతిచ్చింది. బహిరంగంగా పిలుపునివ్వకపోయినా ఆ పార్టీ క్యాడర్ లక్ష్మణరావు, వీర రాఘవుల కోసం పని చేశారని రాజకీయవర్గాలు చెబుతున్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించడం వెనుక.. కలసి ఉంటే కలదు విజయం అన్న కాన్సెప్ట్ ఉందని అంటున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి చీలిపోయింది. రఘువర్మకు టీడీపీ, జనసేన సపోర్టు చేశాయి. కానీ బీజేపీ మాత్రం గాదె శ్రీనివాసులనాయుడుకు సపోర్టు చేసింది. ఇక్కడ బీజేపీ మద్దతుతో పీఆర్టీయూ అభ్యర్థి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తిరుగులేని విజయాన్ని సాధించాయి. ఏ నియోజకవర్గంలో అయినా మినిమం యాభై వేలు అన్నట్లుగా మెజార్టీలు సాధించారు. ఇప్పుడు హోరాహరీగా సాగుతాయని అనుకున్న ఎన్నికల్లోనూ.. ఏకపక్ష విజయాలు లభించడంతో ఇక కూటమి పార్టీలు అలాగే ఉంటే.. ఇతర పార్టీలకు స్పేస్ ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మంచిదయిందని లేకపోతే.. అత్యల్పంగా వచ్చే ఓట్లతో మరింత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్గొనేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్

గుంటూరు, మార్చి 6, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల విజ్ఞప్తిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అదనంగా వారికి ఐదు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో క్యాజువల్ లీవ్స్ ఉండటంతో ఇంతకాలం అనేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలనే నిర్ణయంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల వృత్తి నిబద్ధతను పెంచుతుందంటున్నారు. ఈ కొత్త పాలసీ గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ నిర్ణయం ద్వారా అనేక మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి పనితీరు మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## వెటర్నరీ విద్యార్థుల అందోళన తీవ్రతరం

గన్నవరం

గన్నవరం ఎన్టీఆర్ వెటర్నరీ(వెంకటేశ్వర యూనివర్సిటీ) కళాశాలలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళన తీవ్రతరం అయింది. స్టై ఫండ్ పెంచాలంటూ గత 30 రోజులుగా విద్యార్థులు నిరసన దీక్ష చేస్తున్నారు. తమ సమస్యలు నెరవేర్చక పోగా మమ్మల్ని హాస్టల్ నుంచి బయటికి తోసేసారంటూ ఆందోళనకు దిగారు. కళాశాల గేట్లు మూసివేసి సిబ్బందిని, కళాశాల యాజమాన్యాన్ని లోపలికి అనుమతించలేదు. దాంతో పోలీసులు కళాశాల వద్ద చేరుకున్నారు. సమస్యను పరిశీలించేలా యాజమాన్యం మాట్లాడుతాము సమ్మె విరమించండి అని పోలీసులు సముదాయించినా విద్యార్థులు వినడంలేదు

## పుంగనూరు లో ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన

పుంగనూరు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి పుంగనూరు లో పర్య టించారు. రహమత్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాలు, లినార్డ్ మున్సిపల్ హైస్కూలను, బజారు వీధిలోని చౌక దుకాణాన్ని,ఎం డియు వాహనాలను పరిశీలిం చారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు..పిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైనది. చదువు చాలా ముఖ్యమని, చదువుకోవడం వలన వారి జీవితం మెరుగుపడుతుందని అందరూ బాగా చదువుకోవాలని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవ పోలీసుల ప్రధాన విధి

కాకినాడ

శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవ పోలిస్ వారి ప్రధాన విధి అని కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందుమాధవ్ ఉద్ఘాటించారు. జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఎస్.పి. జి.బిందుమాధవ్ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 15న ప్రారంభమై బుధవారం ఉదయం కాకినాడ జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు పరేడ్ తో ముగిసాయి. శాంతి భద్రతల రక్షణ లోను, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచి వేయడములో ఆర్మడ్ రిజర్వు పోలీసుల కృషి, సహకారం ఎంతో ఉందని తెలిపారు. జిల్లా సాయుధ దళాలు ముగింపు పరేడ్ లో మంచి ప్రతిభ ప్రదర్శించారని సిబ్బందిని అభినందించారు. గత రెండు వారాలుగా జరిగిన వార్షిక మొబలైజేషన్ కార్యక్రమంలో సిబ్బంది శారీరిక దృఢత్వం, ఆయుధాలతో డ్రిల్లు, ఫైరింగ్ లోను, మాబ్ ఆపరేషన్ లోను మంచి శిక్షణ పొందారని, మనమంతా శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేయాలని, అందరూ మంచి ఆరోగ్యముతో ఉండటానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలని ఆకాంక్షించారు.

## గంజాయి స్వాధీనం

కాకినాడ

కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణ చేస్తున్న 8 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కాకినాడ జిల్లా ఎస్ పి జి.బిందుమాధవ్ తెలిపారు. భారీఎత్తున 492 కెజీల గంజాయి, రెండు లక్షల డబ్బై ఎనిమిది వేల రూపాయలు నగదు, రెండు వాహనాలు నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలియచేసారు

నిందితులను పట్టుకోవడం లో చురుకుగా వ్యవహరించిన జగ్గంపేట సి.ఐ. వై.ఆర్.కె. శ్రీనివా స్, ఎస్.ఐ. టి. రఘునాథరావు, గండేపల్లి ఎస్.ఐ. శివనాగబాబు, కిర్లంపూడి ఎస్.ఐ. జి.సతీష్, హెచ్.సి. సీలం, పి.సి. సత్యనారాయ ణ, హోం గార్డు అనిల్, వీరబాబు, సోమరాజు, సూరిబాబులను పోలిస్ ఉన్నత అధికారులు అభినందించారు. పెద్దాపురం ఎస్.డి.పి.వో. శ్రీహరిరాజు ఆధ్వర్యంలో సి.ఐ.వై.ఆర్.కె. శ్రీనివాస్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఫైనాన్సర్ ఇన్వెస్టిగేషన్ కూడా చేయడం జరుగుతుంది.

# 4 సీట్లకు 10 మంది...

విజయవాడ, మార్చి 6, ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో ఒక స్థానం నుంచి నాగబాబు పోటీ చేస్తారని.. ఆయనకు మంత్రి పదవి ఖాయమని జోరుగా ప్రచారం జరిగింది. గతంలో చంద్రబాబు, పవన్ ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫర్మ్ చేశారు కూడా.రెండు రోజులుగా నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వట్లేదని, దాని బదులు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని కొందరు.. రాజ్యసభ ఎంపీగా పంపిస్తారని మరికొందరు ప్రచారం మొదలుపెట్టారు. ఇంకొందరు అయితే.. ఈసారి నాగబాబుకు ఎలాంటి అవకాశమే లేదని ఎత్తుకున్నారు. దీంతో జనసేనలో కంగారు కనిపించింది. కట్ చేస్తే ఈ ప్రచారానికి.. ఒక్క స్టేట్‌మెంట్‌తో పవన్ ఫుల్ స్టాప్ పెట్టేశారు. నాగబాబును అధికారికంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు.రెండురోజులుగా నాగబాబుపై రకరకాల కథనాలు వినిపించాయి. నాగబాబును ఈసారి కూడా మొండిచేయే అనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. జనసేన స్టేట్‌మెంట్‌తో అన్ని రకాల ఊహాగానాలకు చెక్ పడింది. నాగబాబుకు లైన్ క్లియర్ అయింది. నిజానికి నాగబాబు గత సార్వత్రిక ఎన్నికల్లోనే అనకాపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేయాలనుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీ తీసుకుంది. సీఎం రమేశ్ కు కేటాయించింది. దీంతో నాగబాబును రాజ్యసభకు పంపిస్తారని భావించారు. అయితే అదీ కుదరలేదు. నాగబాబును ఎమ్మెల్సీగా చేసి.. కేబినెట్ లోకి తీసుకుంటామని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఇప్పుడు జరగబోయేది అదే.నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత.. మంత్రివర్గంలో ఆయనకు చోటు కల్పించబోతున్నారని తెలుస్తోంది. ఐతే ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనేది హాట్‌టాపిక్ అవుతోంది. ఉగాది పండుగలోపు నాగబాబు.. కేబినెట్‌లోకి అడుగు పెడతారంటూ ప్రచారం జరుగుతోంది.ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడు పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.అసెంబ్లీలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూస్తే.. ఐదు స్థానాలు కూటమి పార్టీలు గెలుచుకోవడం ఖాయం. జనసేనకు ఒక స్థానం కేటాయించగా.. మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు అనేది కూడా ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది. కూటమి పార్టీల్లో ఎమ్మెల్సీ సీట్లను ఆశిస్తున్న వాళ్ల సంఖ్య భారీగానే కనిపిస్తోంది. దీంతో ఈ స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కబోతోంది. టీడీపీ ఖాతాలోకే నాలుగు చేరతాయా లేదంటే.. బీజేపీ ట్విస్ట్ ఇస్తుందా అనే ప్రచారం కూడా నడుస్తోంది.పిఠాపురంలో పవన్‌కు సీటు త్యాగం చేసిన వర్మ, మైలవరంలో వసంత కృష్ణప్రసాద్ కోసం పక్కకు జరిగిన దేవినేనితో పాటు.. రాయలసీమ నుంచి కీలక నేతలు.. సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా ఈసారి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 4 సీట్లకు టీడీపీలో 10 రెట్ల పోటీ కనిపిస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఆ నాలుగు స్థానాల్లో.. ఒకటి బీజేపీ కూడా ఆశిస్తుందనే ప్రచారం జరుగుతోంది.గతంలో రాజ్యసభ ఎంపీల వ్యవహారంలో.. రెండు టీడీపీ ఖాతాలో చేరగా.. ఒకటి బీజేపీ తీసుకుంది. ఐతే ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కమలం పార్టీ పట్టు పడుతోంది నిజమే అయితే.. టీడీపీకి మిగిలేవి మూడు స్థానాలు మాత్రమే. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయ్.కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం ఇంట్రెస్టింగ్‌గా మారిన వేళ.. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కేంద్రం పెద్దలతో ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం చర్చకు వచ్చే చాన్స్ ఉందా.. అదే జరిగితే టీడీపీలో ఆశలు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏంటన్నది హాట్‌టాపిక్ అవుతోంది.

## వికసిత్ పంచాయత్ లక్ష్యంగా గ్రామాభివృద్ధికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి

### ఎ.కొండూరు తండా గ్రామ ప్రజలతో పంచాయతీ ఛాంపియన్స్ సమావేశం

ఎ.కొండూరు

ఎంపి కేశినేని శివనాథ్ ఆదేశాలకు మేరకు హైదరాబాద్ జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్) లో సమగ్ర గ్రామీణాభివృద్ధి కోసం శిక్షణ పొందిన పంచాయతీ ఛాంపియన్స్ ఎ.కొండూరు మండలంలో ఎ.కొండూరు తండా గ్రామంలోని గ్రామ ప్రజలతో సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో ఎ.కొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ గద్దె కృష్ణారెడ్డి, మాజీ ఎ.ఎమ్.సి ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి , మండల సమైక్య అధ్యక్షురాలు చప్పిడి శ్రీలత , ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ వికసిత్ పంచాయత్ లో భాగంగా గ్రామాలను ఏ విధంగా సమగ్రాభివృద్ధి చేసుకోవచ్చు..పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, కుటీర పరిశ్రమల స్థాపన పై పలు అంశాలపై అవగాహన కల్పించారు.

వికసిత్ పంచాయిత్ లో భాగంగా సమగ్ర గ్రామాభివృద్ధి జరిగేందుకు గ్రామ ప్రజలకు పంచాయతీ ఛాంపియన్స్ అండగా వుంటారని తెలియజేశారు. అలాగే పి.ఎమ్.సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం గురించి వివరించి...ఈ పథకం ద్వారా ప్రజలు వారి ఇంటికి సోలార్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేయించుకుంటే డబ్బులు ఎంత ఆదా అవుతాయో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి అందించే సబ్సిడీ వివరాలు కూడా తెలియజేశారు. గ్రామాల్లో తాగునీరు–సాగునీరు సమస్య రాకుండా, వ్యవసాయం, పరిసరాల పరిశుభ్రత, వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు అభివృద్ధి చేసుకునే విషయాల్లో పంచాయతీ ఛాంపియన్స్ ఏ విధంగా కృషి చేస్తారనేది ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వికసిత్ పంచాయత్ కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు భుక్యా ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డెవిడ్ రాజు, గ్రామ ఐటిడిపి అధ్యక్షుడు బాణావత్తు హరిబాబు, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి బాణావత్తు రాంబాబు, మాజీ సర్పంచ్ భుక్యా భజన్, వంచాయతీ ఛాంపియన్స్ షేక్ తాజుద్దీన్, పొద్దుటూరు గోపాలకృష్ణ,మేకల రామారావు, సేకు రమేష్, జువ్వా తరుణ్, వసంతరావు, కొండయ్య, వెంకటకృష్ణ,శ్రీరామ్ లతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్

ఏలూరు

హైదరాబాద్ నుంచి కాకినాడ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు చోదిమెళ్ళ బ్రిడ్జి వద్ద లారీ నీ ఢీకొట్టడంతో బస్సు లో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలు కాగా,ముగ్గురు మృతి చెందారు. బస్సు ప్రమాదంలో

గాయపడిన క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరామర్శించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఆరా

తీశారు. వారితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ వైద్యులను ఆదేశించారు.

## చోదిమెళ్ల ఘటనపై మంత్రి పార్థసారథి సంతాపం

విజయవాడఏలూరు జిల్లా చోదిమెళ్ళ బ్రిడ్జి వద్ద జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంపై రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిగ్రాంతి వ్యక్తం చేసారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ప్రమాద సంఘటనపై వివరాలను జిల్లా యంత్రాంగాన్ని అడిగి తెలుసుకున్న మంత్రి. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఫోన్ ద్వారా ఆసుపత్రి అధికారులను మంత్రి ఆదేశించారు.మరోవైపు, ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ బస్సు డ్రైవర్ మృతి చెందాడు.


## యువకుడి మృతి? పోలీసుల వేధింపులేనని బంధువుల ఆరోపణ

ఏలూరుఏలూరులోని తంగెళ్ళమూడి లో బంగారు యశ్వంత్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఏలూరు సిసిఎస్ పోలీసులు వల్లే తమ కుమారుడు మృతి చెందాడని ఆరోపిస్తూ జిల్లా ఆసుపత్రి వద్ద బంధువులు ఆందోళనకు దిగారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో మృతుడు యశ్వంత్ ను సిసిఎస్ పోలీసులు మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్నారు.

# రాజుగారిని పట్టించుకోనేవాడెవరు...

విజయనగరం, మార్చి 6, (

లుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు ఇక రాజకీయాల నుంచి తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ప్రస్తుతమున్న రాజకీయాల్లో తాను పనికి రానని ఆయన డిసైడ్ అయ్యారు. అందుకే తన వారసురాలిని పొలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. . విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు పేరు పూర్తిగా కనుమరుగైంది. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారని చెబుతున్నారు. తనకు ఎలాంటి పదవులు వచ్చే అవకాశం లేదని అశోక్ గజపతి రాజు దాదాపు ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. ప్రస్తుతం అశోక్ గజపతి రాజును పార్టీ కూడా పట్టించుకోకపోవడం లేదు. ఆయన పేరు కూడా ఎక్కడా నేతల నోటి నుంచి ప్రస్తావనకు రావడం లేదు. ఆయన ఊసే లేదు. రాజ్యసభకు పంపుతారని అనుకున్నా ఆ పేరు కూడా పరిశీలనలోకి తీసుకోవడం లేదు. అశోక్ గజపతి రాజు శకం రాజకీయంగా ముగిసినట్లేనన్నఆయన అభిమానులు భావిస్తున్నారు. 2019 ఎన్నికలలో ఓటమి తర్వాత అశోక్ గజపతి రాజులో కొంత నైరాశ్యం అలుముకుంది. దీంతో పాటు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ట్రస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకుంది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. టీడీపీ ఆ సమయంలో కొంత వరకూ మద్దతుగా ఉన్నప్పటికీ ఎన్నికల తర్వాత మాత్రం ఆయన ఊసే వినిపించడంలేదు.విజయనగరంలో మొన్నటి ఎన్నికల్లో తన కుమార్తె అదితి గజపతిరాజు గెలవడంతో భవిష్యత్ రాజకీయాలను ఆమెకే అశోక్ గజపతి రాజు అప్పగించినట్లు చెబుతున్నారు. వయసు కూడా మీద పడటంతో పాటు ప్రస్తుతం టీడీపీలో నెలకొన్న పరిస్థితులను బట్టి తమ మాట చెల్లుబాటు



కాదని భావించిన అశోక్ గజపతి రాజు డిసైడ్ అయినట్లే కనిపిస్తుంది. అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన పదినెలలు గడుస్తున్నా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసే ప్రయత్నం కానీ, అమరావతికి కూడా రాలేదంటే ఆయన పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకున్నట్లే చెబుతున్నారు. అప్పుడప్పుడు తన కుమార్తె అదితి గజపతిరాజుకు సలహాలు ఇస్తూ కాలం గడుపుతున్నారంటున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అశోక్ గజపతి రాజు పేరు ప్రముఖంగా వినిపించింది. ఆయనకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి గవర్నర్ పదవి ఇస్తారన్న ప్రచారం కూడా బాగానే సాగింది. కానీ ఇప్పుడు గవర్నర్ పదవి కూడా దక్కే అవకాశం లేదంటున్నారు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును ఇక పట్టించుకునే సమయం, తీరిక పార్టీ నాయకత్వానికి ఉండకపోవచ్చు. ఆయన కూడా వచ్చి తనకు పదవి కావాలని కోరకపోవచ్చు. ఆయన రాజుగారు. తనకు పిలిచిపదవి ఇస్తే ఓకే గాని, అడిగి తెచ్చుకోవడం తన ఇంటా వంటా లేదంటున్నారు. మొత్తం మీద అశోక్ గజపతి రాజు రాజకీయ శకం ముగిసినట్లేనని అనుకోవాలి.

# ఆ ఇద్దరూ దూరమేనా

శ్రీకాకుళం, మార్చి 6,

వైఎస్సార్ కాంగ్రెస్పార్టీకి సిక్కోలు సీనియర్ నేతలు దూరమైనట్లేనా? దాదాపు వారు ఒక నిర్ణయానికి వచ్చారా? ఇక పార్టీలో ఉండలేమని సంకేతాలు పంపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ స్థాయి సమావేశానికి సీనియర్ నేతలుగా ఉన్న ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం గైర్హాజరయ్యారు. కనీసం వారి కుమారులైన సమావేశానికి రాలేదు. దీంతో వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండలని తేలిపోయింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. తమ్మినేని సీతారాం యాక్టివ్ గా ఉన్న సమయంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పటినుంచి ఆయన కూడా పొలిటికల్ గా సైలెంట్ అయ్యారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ గా కురసాల కన్నబాబు నియమితులయ్యారు. ఆయన నిర్వహించిన సమావేశానికి సైతం గైర్హాజరు కావడం విశేషం.ధర్మాన ప్రసాదరావు సీనియర్ మోస్ట్ లీడర్. ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యంత సీనియర్ నేత. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ప్రధాన అనుచరుడుగా కొనసాగారు. అందుకే 2014 ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో శ్రీకాకుళం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. అయినా సరే అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. 2019 ఎన్నికల్లో రెండోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు. పార్టీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ జగన్ మోహన్ రెడ్డి షాక్ ఇచ్చారు. మనస్థాపానికి గురయ్యారు. తొలి మూడేళ్లు పెద్దగా యాక్టివ్ గా లేరు. మంత్రి పదవి ఇచ్చినా పెద్దగా సంతృప్తి చెందలేదు. ఈ ఎన్నికల్లో ఓడిపోయేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమైపోయారు. దాదాపు ఆ పార్టీతో తెగదెంపులు చేసుకునేటంత పరిస్థితి వచ్చింది.తమ్మినేని సీతారాం తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేశారు. మధ్యలో ప్రజారాజ్యం పార్టీలో చేరిన ఆయన తిరిగి టిడిపి గూటికి చేరారు. కానీ ఎక్కువ రోజులు ఉండలేకపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. 2019లో రెండోసారి ఆ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు. మంత్రి పదవి ఆశించారు. కానీ జగన్మోహన్ రెడ్డి స్పీకర్ పదవి ఇచ్చి గౌరవించారు. అయితే ఈ ఎన్నికల్లో తన బదులు తన కుమారుడికి ఛాన్స్ ఇవ్వాలని తమ్మినేని సీతారాం కోరారు. కానీ జగన్ మాత్రం తమ్మినేని సీటు ఇచ్చారు. కానీ తమ్మినేని ఓడిపోవడంతో నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు తప్పించారు. ఆయన స్థానంలో ద్వితీయ శ్రేణి నాయకుడు చింతాడ రవికుమార్ కు బాధ్యతలు ఇచ్చారు. దీనిని వ్యతిరేకించారు తమ్మినేని. పార్టీ కార్యక్రమాలకు గైర్హాజరవుతూ వచ్చారు. ఇప్పుడు కీలకమైన ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ నిర్వహించిన సమావేశానికి సైతం గైర్హాజరయ్యారు.శ్రీకాకుళం జిల్లాలో ఈ ఇద్దరు నేతలు సీనియర్లు. కానీ వీరి పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. తెలుగుదేశం పార్టీలో ఛాన్స్ లేదు. జనసేనలో చేరేందుకు అవకాశం ఉంది. మరోవైపు బిజెపి సైతం వీరిని ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ఆ పార్టీకి జిల్లాలో పెద్దగా బలం లేదు. అందుకే ఈ ఇద్దరు నేతలు తమ వారసుల కోసం సరైన నిర్ణయం తీసుకునేందుకు వేచి చూస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఎన్నికల ముందు ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

## కేసీ ఆయకట్టు సాగులో ఉన్న పంటలను కాపాడుతాం

### జల వనరుల శాఖ మంత్రి నిమ్మల, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ తో మంత్రి ఫరూక్ భేటీ

### కేసీ రైతుల సమస్యను వివరించిన మంత్రి ఫరూక్

అమరావతి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు– కడప కెనాల్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపడతామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్ లో వివిధ రకాల పంటలను రైతుల సాగు చేశారు. ఈ పంటలన్నీ ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయి.అయితే కేసీ కెనాల్ కు సాగునీటి విడుదలను అధికార యంత్రాంగం నిలిపివేసింది. దీంతో పంటలు సాగు చేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న విషయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, కార్యదర్శి రామసుందర్ రెడ్డి, ఈఎన్ సి వెంకటేశ్వరరావు లకు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రైతుల పరిస్థితిని సమగ్రంగా మంత్రి ఫరూక్ వివరించారు. ఈ విషయంపై మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ లు ఉమ్మడి కర్నూలు జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కేసీ ఆయకట్టు లో పంటల పరిస్థితి,నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. కేసీ కింద ఆయకట్టు లో పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టులో సాగుచేసిన రైతులు ఆందోళన చేద్దాల్సిన అవసరం లేదని, వంటలను కాపాడేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

## ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదు

### మంత్రి నారాయణ

నెల్లూరు

అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంతమేర అమ్మడం ద్వారా రాజధాని నిర్మిస్తామన్నారు మంత్రి నారాయణ...అంతే గానీ ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని స్పష్టం చేశారు..అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియా తో మాట్లాడారు....రాజధాని నిర్మాణానికి హడ్కో,ప్రపంచ బ్యాంకు,ఏఐబీబీ తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు...రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దు...నమ్మవద్దని ప్రజలకు సూచించారు... రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్సడ్ గా ఉండాలని సీఎం చెప్పారన్న మంత్రి....పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమన్నారు..

.బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని...అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి అన్నారు...

రాజధాని విషయంలో అంతా పారదర్శకంగా ఉంటామని...ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు...ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని...గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని అన్నారు...217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు...ఇప్పటికే 50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని. చెప్పుకొచ్చారు...1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు,పాఠశాలలు,పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు...

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. ముగ్గురు మృతి

ఏలూరురమణ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు . ఏలూరు చొదిమెళ్ల వద్ద లారీని ఢీకొట్టి బస్సు బోల్తా పడింది. బస్సు లో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు .బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి బస్సు డ్రైవర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులలో 9 మంది మహిళలు ఉండగా నలుగురు పురుషులు ఉన్నారు వీరిలో బస్సు క్లీనర్ గా పనిచేస్తున్న వ్యక్తి కూడా ఉన్నాడు సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు .పోలీసులు హైవే సిబ్బంది రెస్క్యూటీమ్ బస్సును రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న బస్సును క్రేన్ సహాయంతో తొలగించారు. బస్సు రోడ్డుపై బోల్తా కొట్టడంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. బస్సు ను తొలగించి పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## బొలెరో బోల్తా పడి ఒకరు మృతి..పలువురికి గాయాలు

వరంగల్ వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం పడింది. కూలి పనులకు వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందారు. 28 మందికి గాయాలు అయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండా కు చెందిన కూలీలు పనుల నిమిత్తం వేరే ప్రాంతానికి వెళుతుండగా వాహనం బోల్తా పడింది. × నర్సంపేట మండలం ఇటుకాల పల్లి వద్ద ప్రమాదం జరిగింది.

# న్యూజిలాండ్ వర్సెస్ ఇండియా.. టోర్నీ ఫైనల్ ఖరారు

ముంబై, మార్చి 6,

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ ప్రత్యర్థి ఎవరో తేలింది. పాత కాపు కివీస్ తో అమీతుమీ తేల్చుకోనుంది. బుధవారం టోర్నీ రెండో సెమీస్ లో దక్షిణాఫ్రికాపై 50 పరుగులతో విజయం సాధించిన న్యూజిలాండ్ దూసుకెళ్లింది. లాహోర్ లోని గఢాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర సెంచరీ (101 బంతుల్లో 108, 13 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతనితో పాటు మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ స్టన్నింగ్ శతకం (94 బంతుల్లో 102, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తా చాటాడు. దీంతో న్యూజిలాండ్ టోర్నీ చరిత్రలో హైయెస్ట్ స్కోరు నమోదు చేసిన జట్టుగా రికార్డు నమోదు చేసింది. ఇక ఛేదనలో చోకర్స్ అనే ముద్రకు సఫారీలు న్యాయం చేశారు. 50 ఓవర్లలో 9 వికెట్లకు 312 పరుగులు చేశారు. దీంతో 50 పరుగులతో కివీస్ నెగ్గింది. విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ మిల్లర్ అద్భుతమైన ఇన్నింగ్స్ (67 బంతుల్లో 100 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు)తో జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. టోర్నీ చరిత్రలో అత్యంత వేగంగా సెంచరీ చేసినా లాభం లేకుండా పోయింది. అలాగే రస్సీ వాన్ డర్ డస్సెన్ (66 బంతుల్లో 66, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తా చాటాడు. మిషెల్ శాంట్నర్ మూడు వికెట్లతో కెప్టెన్ గా జట్టును ముందుండి నడిపించాడు. ఈమ్యాచ్ లో గెలిచిన కివీస్ ఈనెల 9న దుబాయ్ లో జరిగే ఫైనల్లో భారత్ ను ఢీకొననుంది. భారీ టార్గెట్ ను చూసి ప్రొటీస్ ముందే చేతులెత్తేసింది. ఏ దశలోనూ మ్యాచ్ ను ఛేజ్ చేస్తుందని అనిపించలేదు. ఆరంభంలోనే ర్యాన్ రికెల్టన్ (17) వికెట్ కోల్పోయిన సఫారీలు వెనుకంజ వేశారు. ఆ తర్వాత కెప్టెన్ టెంబా బవూమా (71 బంతుల్లో 56, 4 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నాన్ని డస్సెన్ చేశాడు. వీరిద్దరూ చాలా నెమ్మదిగా ఆడటంతో స్కోరు వేగం మందగించింది. ముఖ్యంగా బవూమ జిడ్డుగా ఆడుతూ సహచర బ్యాటర్ పై ఒత్తిడి పెంచాడు. మరోవైపు డస్సెన్ మాత్రం కాస్త దూకుడుగా ఆడారు. నాకౌట్ లో ఛేజ్ చేసే సమర్థవంతమైన ప్రణాళికను ప్రొటీస్ రూపొందించ లేకపోయింది. వీరిద్దరూ 105 బంతుల్లో 105 పరుగులు జత చేశారు. ఈ క్రమంలో 64 బంతుల్లో బవూమా, డస్సెన్ 51 బంతుల్లో ఫిఫ్టీలు పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో బవూమా ఔటయ్యాడు. జిడ్డు బ్యాటింగ్ కు తోడు, మిడిలార్డర్ వైఫల్యం సఫారీల కొంపముంచింది. ఐడెన్ మార్క్ రమ్ (31), హెన్రిచ్ క్లాసెన్ (3), వియాన్ మల్డర్ (8) విఫలమయ్యారు. అయితే మరో వైపు డేవిడ్ మిల్లర్ మాత్రం చివరికంటా పోరాటం చేసి, ఓటమి అంతరాన్ని తగ్గించే ప్రయత్నం చేశాడు. ఇక బౌలర్లు సమష్టిగా రాణించి, బ్యాటింగ్ ప్యారడైస్ పై ప్రొటీస్ ను కట్టడి చేశారు. మిగతా బౌలర్లలో మ్యాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ లకు రెండు, మిషెల్ బ్రేస్ వెల్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు. ఇక ఈ మ్యాచ్ లో విజయం ద్వారా.. ప్రొటీస్ పై నాకౌట్ లో అజేయ రికార్డును కివీస్ నిలబెట్టుకుంది. మరోవైపు గ్రూప్-ఏ నుంచి ప్రాతినిథ్యం వహించిన రెండు జట్లు భారత్, కివీస్ ఫైనల్ కు చేరుకున్నాయి. దీంతో 2000 టోర్నీ ఫైనల్ మరోసారి రిపీట్ అయిందని పలువురు భావిస్తున్నారు. ఆ ఎడిషన్ లో భారత్ పై విజయం సాధించి, కివీస్ టోర్నీని నెగ్గింది. దీంతో ఆదివారం మ్యాచ్ లో విజయం సాధించి, ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ భావిస్తోంది.

## 5 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం

లక్నో మార్చి 6,

మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమాని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు. 130 పడవలను నిర్వహిస్తున్న ఒక కుటుంబం 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం ఆర్జించిందని, ప్రతి పడవ రోజుకు యాభైవేలకుపైగా సంపాదించారని తెలిపారు. 45 రోజుల్ వారు 30 కోట్లు లాభం పొందారు... అంటే ప్రతి పడవ రూ. 23 లక్షలు సంపాదించిందని సీఎం తెలిపారు. మహా కుంభ్‌కు ప్రభుత్వం రూ. 7,500 కోట్లు పెట్టుబడి పెట్టింది. పన్నుల రూపంలో అంత కంటే ఎక్కువగా వచ్చాయని సీఎం తెలిపారు. మహా కుంభ్ ద్వారా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించామని 14 ఫ్లైఓవర్లు, తొమ్మిది అండర్‌పాస్‌లు ,12 కారిడార్లు నిర్మించామన్నారు. భారత జీడీపీ వృద్ధికి ఇవన్నీ ఉపయోగపడతాయన్నారు. అయితే మహాకుంభ్‌లో జరిగిన ఖర్చు ఎక్కువగా ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాల ద్వారా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. వీటి ద్వారా జీఎస్టీ రాదని అంటున్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం సంగతి క్కన పెడితే ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాలను చేసుకుంటున్న వారు మాత్రం పెద్ద ఎత్తున లాభపడ్డారని అర్థం చేసుకోవచ్చు. కొన్ని పడవల ద్వారానే కోటీశ్వరుడు అయ్యారంటే.. మిగిలిన వ్యాపారులు కూడా అదే స్థాయిలో సంపాదించి ఉంటారని.. ఎన్నో వేల మంది జీవితాలను మహాకుంభ్ మార్చేసి ఉంటుందని అంటున్నారు.

## సీఎం గాలి మాటలకు సమాధానం చెప్పాలా?

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్

ఈ ఎన్నికల్లో పూర్తిగా ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గాలి మాటలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం నాకు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నా గురించి ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ ఇష్టారాజ్యంగా మాట్లాడిన తర్వాత తెలంగాణ ప్రజల తీర్పే.. కాంగ్రెస్ పార్టీకి, పాలనకు చెంపపెట్టులాంటిది. నాపై ఆరోపణలకు ప్రజలే సరైన జవాబు ఇచ్చారు. రైతులకు ఎకరాకు రూ. 15 వేలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, దళితులకు రూ. 12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాను. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## ఎస్ఎల్బీసీ ఘటన నిజాలను దాచిన రాష్ట్ర ప్రభుత్వం

### కేటీఆర్ ఆరోపణ :కేటీఆర్

హైదరాబాద్

ఎస్ ఎల్ బి సి టన్నల్లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసిన ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎల్ బి సి టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించిన ప్రభుత్వం పట్టించుకోలేదు. కార్మికుల ప్రాణాలను ఘనంగా పెట్టి నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయింది. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్ గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్న కేవలం కమిషన్ల కోసమే పనులను



నిర్వహించింది. ఆ నివేదికలలో చెప్పిన తీరుగానే రెడ్జో ప్రాంతంలోనే ప్రమాదం జరిగింది. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్న భిన్నమయ్యాయి. వేలకోట్ల ప్రజాధనం వృధా అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మొత్తం క్యాబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలి. ఈ రెండు నివేదికల అంశం పైన స్పష్టతను ఇవ్వాలి. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలి. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశం పైన పూర్తి వివరాలు విడుదల చేసి ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## గూగుల్ హెడ్ గా మహేష్ బాబు హీరోయిన్

హైదరాబాద్, మార్చి 6,

కొంతమంది హీరోయిన్లు కేవలం కొన్ని సినిమాలకు మాత్రమే పరిమితం అవుతారు. పాపం ఈ అమ్మాయి పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది, ఎక్కడ ఉంది ఏమి చేస్తుంది అని మనం టీవీ లో ఎప్పుడైనా వాళ్లకు సంబంధించిన సినిమా వచ్చినప్పుడు అనుకుంటూ ఉంటాము. కానీ వాళ్ళు స్టార్ హీరోయిన్ కంటే అత్యున్నత హోదాలో ఉన్నారనే విషయం తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాము. చాలా మంది హీరోయిన్లు కెరీర్ లో అవకాశాలు తగ్గిన తర్వాత వేరే రంగాన్ని ఎంచుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించిన సందర్భాలు ఉన్నాయి. ఐపీఎస్, రంగంలోకి అడుగుపెట్టి రాణించిన వారు, అదే విధంగా ఐటీ రంగంలో సాఫ్ట్ ఇంజినీర్లు గా రాణించేవాళ్ళు ఉన్నారు. అలాంటి హీరోయిన్ గురించే ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నాం. ఈమె గతంలో సూపర్ స్టార్ మహేష్ బాబు తో కలిసి ఒక సినిమా చేసింది. బాలీవుడ్ లో అయితే అనేక సినిమాల్లో హీరోయిన్ గా నటించింది.కానీ ఇప్పుడు ఈమె గూగుల్ కి హెడ్ గా వ్యవహరించే స్థాయికి ఎదిగింది. ఆమె పేరు మయూరి కాంగో. ఈమె సూపర్ స్టార్ మహేష్ బాబు మూడవ చిత్రం వంశీ లో ఒక హీరోయిన్ గా చేసింది. ఆ సినిమాలో మెయిన్ హీరోయిన్ నమ్రత శిరోద్కర్ అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ చిత్రంలో ఒక చిన్న క్యారక్టర్ చేసింది. ఈమె 1995 వ సంవత్సరం లో నసీం అనే బాలీవుడ్ చిత్రం ద్వారా వెండితెర అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు బాలీవుడ్ సినిమాల్లో హీరోయిన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూ వచ్చిన ఈమె 2000 సంవత్సరం లో మహేష్ బాబు హీరోగా నటించిన 'వంశీ' చిత్రం ద్వారా మన టాలీవుడ్ ఆడియన్స్ కి పరిచయమైంది. అప్పటి వరకు ఏడాది కి ఒక్క సినిమా మాత్రమే చేస్తూ వచ్చిన మయూరి, 2000 సంవత్సరం లో మాత్రం 5 సినిమాల్లో నటించింది.ఆ తర్వాత 2003 వ సంవత్సరం లో ఆదిత్య ధిల్లాన్ అనే ప్రముఖ ఔఖీఎ ని పెళ్ళాడి సినిమాలకు దూరమైంది. 2008 వ సంవత్సరం లో మాత్రం 'కాశ్మీర్ హమారా హై' అనే సినిమాలో కనిపించింది కానీ, ఆ తర్వాత సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. పెళ్లి తర్వాత న్యూ యార్క్ సిటీ లో మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ లో ఎంబియే పూర్తి చేసిన మయూరి, ఆ రంగం లో ఎంతో గొప్పగా రాణించింది. ఎన్నో అంతర్జాతీయ సంస్థల్లో సేవలు అందించిన ఈమె, ప్రస్తుతం గూగుల్ లో ఇండియా ఇండస్ట్రీ హెడ్ ఫర్ ఏజెన్సీ బిజినెస్ రోల్ లో పని చేస్తుంది. ఈమె నెల జీతం లక్షల్లో ఉంటుంది. ఒక స్టార్ హీరోయిన్ సంవత్సరం మొత్తం కష్టపడి పని చేసి సంపాదించే డబ్బులను ఈమె కేవలం ఆరు నెలల్లో సంపాదిస్తుంది. దీనిని బట్టి ప్రస్తుతం ఆమె రేంజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

## మహిళా ఉద్యోగులకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 6

భారత్ జాబ్ మార్కెట్ గణనీయమైన పురోగతి కనిపిస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే 2025 లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు 48% పెరిగినట్లు ఫౌండిట్ నివేదిక వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), మానుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్ వంటి కీలక పరిశ్రమల్లో ఈ వృద్ధి కనిపిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా ప్రస్తుతం వస్తున్న కొత్త టెక్నాలజీలో నిష్ణాతులైన వారికి జాబ్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ కూడా ఉంది. ఇవన్నీ మహిళకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నట్లు ఫౌండైట్ ఎఖ-మార్కెటింగ్ అనుపమ భీమ్రాజ్కా అంటున్నారు. ఆఫీస్ నుంచి చేసే ఉద్యోగాల్లో 55 శాతం పెరుగుదల గమనించాం. ఇది యజమాని ప్రాధాన్యతలలో మార్పును సూచిస్తుంది. జీతం సమానత్వం, అభివృద్ధి చెందుతున్న పని-వోడ్ ప్రాధాన్యతలు వంటి రంగాలలో నవాళ్లు కొనసాగుతున్నప్పటికీ.. 2025లో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందని ఆమె అన్నారు. 2025లో మహిళా ఫ్రెషర్స్ కి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు ఫౌండిట్ నివేదిక చెబుతుంది. 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న మహిళలకు 53 శాతం ఉద్యోగ అవకాశాలు, 4 నుంచి 6 యేళ్ల అనుభవం ఉన్నవారికి 32 శాతం ఉద్యోగ అవకాశాలు.. ఇలా అనుభవ స్థాయిలు పెరిగేకొద్దీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇక 7 నుంచి 10 యేళ్ల అనుభవం ఉన్నవారికి 11 శాతం, 11 నుంచి 15 యేళ్ల అనుభవం ఉన్న వారికి 2 శాతం, 15 కంటే ఎక్కువ యేళ్ల అనుభవం ఉన్నవారికి కేవలం 1% మాత్రమే ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా ఫ్రెషర్స్‌కి ఈ ఏడాది బాగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ, హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్, మార్కెటింగ్‌లో మొత్తం ఉద్యోగాల్లో మహిళలకు దాదాపు 25 శాతం డిమాండ్ ఉంది.వైట్-కాలర్ వర్క్‌ఫోర్స్‌లో ఐటీలో అత్యధికంగా 23%, ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐలో 11%, విద్యలో 6% మహిళలు యజమానులుగా కొనసాగుతున్నారు. రంగాల వారీగా పోల్చి చూస్తే ఐటీ/ కంప్యూటర్లు-సాఫ్ట్‌వేర్ రంగాల్లో మహిళలు యజమానులుగా కొనసాగుతున్నప్పటికీ దీని వాటా ఫిబ్రవరి 2024లో 36% ఉంటే ఫిబ్రవరి 2025లో 34%కి స్వల్పంగా తగ్గింది. ఇక మహిళా నియామకాలు, సిబ్బంది ఉద్యోగాల్లో 24% నుంచి 20%కి, బీఎఫ్ఎస్ఐ 23% నుంచి 21%కి తగ్గాయి. అయితే అడ్వర్‌టైజ్‌మెంట్లు, మార్కెట్ రీసెర్చ్, పబ్లిక్ రిలేషన్స్, ఈవెంట్స్ రంగాల్లో మాత్రం మహిళల భాగస్వామ్యం 8% నుంచి 11%కి పెరిగాయి. అలాగే ఇంజనీరింగ్, ఉత్పత్తి రంగాల్లో కూడా 6% నుంచి 8%కి పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో మహిళల భాగస్వామ్యం పెరగడం మరొక ముఖ్యమైన ధోరణి. ప్రస్తుతం 26% మంది మహిళలు ంఎ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి స్పెషల్ టెక్నాలజీ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అలాగే దేశంలో ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు (టైర్ 1) వెలుపల మహిళా నిపుణుల సంఖ్య పెరుగుతోంది. నివేదిక ప్రకారం.. 2025లో టైర్ 1 నగరాల్లో మహిళలు ఉద్యోగాలలో 41% ఉంటే.. నాసిక్, సూరత్, కోయంబత్తూర్, జైపూర్ వంటి టైర్ 2, టైర్-3 నగరాల్లో 59% ఉన్నారు. ఇది కంపెనీల నియామక వ్యూహాలలో మార్పును సూచిస్తుంది.

## అమెరికాలో కేశంపేట యువకుడు మృతి ఉన్నత చదువు కోసం అమెరికా వెళ్ళిన గంప ప్రవీణ్

షాద్ నగర్

అమెరికాలోనీ మిల్వాంకివిస్కాన్సిన్ సిటీలో నివాసం ఉంటున్న రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోనీ కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప ప్రవీణ్ (27) బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెల్లి అక్కడ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతూ పార్ట్ టైంగా స్టోర్ లో జాబ్ చేస్తున్న ప్రవీణ్. మృతుడు నివాసం ఉండే ఇంటికి దగ్గర్లోని బీచ్ వద్ద గన్ తో కాల్చడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎపిలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేసే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నిర్మాణం : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ :

ప్రజాసేవే ధ్యేయంగా తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆ సేవలు ఎపి ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో విజయవాడలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణం చేపట్టడం సంతోషంగా వుందని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

విజయవాడ టీచర్స్ కాలనీలో గురువారం జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), సతీమణి కేశినేని జానకి లక్ష్మీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు నారా భువనేశ్వరి టీచర్ కాలనీలోని శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయటంతో పాటు శిలాఫలకం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎపి ప్రజలకు మరింత చేరవ చేసేందుకు విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం నిర్మాణం చేపడుతున్నందుకు నారా భువనేశ్వరికి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణం అమరావతి రాజధాని ప్రాంతమైన విజయవాడలో, తన పార్లమెంట్ నియోజకవర్గంలో జరగటం చాలా సంతోషంగా వుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం సిద్ధమైతే పేద విద్యార్థులకు విద్య, పేదలకు వైద్య సౌకర్యాలతో పాటు తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయమన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియడారు.

## భూమిపూజకు జగన్ ను ఆహ్వానించిన నందీపుర పీఠాధిపతులు

తాడేపల్లివైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ను కర్ణాటకలోని విజయనగర జిల్లా నందీపుర పీఠాధిపతులు కలిసి భూమిపూజకు ఆహ్వానించారు. ఏప్రిల్ 30 న నందీపురలో ప్రపంచంలోనే ఎత్తయిన 108 అడుగుల శ్రీ అర్ధనారీశ్వర స్వామి విగ్రహానికి భూమిపూజ కార్యక్రమం జరగనుంది. వైయస్ జగన్కు పీఠాధిపతులు శ్రీ డా.మహేశ్వర స్వామీజీ (నందీపుర పుణ్యక్షేత్రం), శ్రీ ష.బ్ర. పంచాక్షరి శివాచార్య స్వామీజీ (హీరే మఠం, బెన్నిహళ్ళి), శ్రీ జడేశ్వర తాత (శక్తి పీఠం, వీరాపుర), శ్రీ కృష్ణపాద స్వామీజీ (భుజంగ నగర్, సండూర్) ఆహ్వానపత్రిక అందజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ ఎంఎల్సీ డాక్టర్ ఎ.మధుసూదన్, రామచైతన్య (ఫౌండర్, అర్ధనారీశ్వర ఫౌండేషన్), వీరేష్ ఆచార్య (కో-ఫౌండర్, అర్ధనారీశ్వర ఫౌండేషన్) పాల్గొన్నారు.

## మురికి కాలువతో నరకయాతన

పిఠాపురం

పిఠాపురం పట్టణంలోని కత్తులగూడెం ప్రాంతంలో ఉన్న ఒకప్పటి పంటకాలువ, కొన్నేళ్ళుగా మురికికాలువై పోయిన గుర్రాలకాలువలో చెత్తాచెదారంతో పేరుకుపోయి ఆ ప్రాంత ప్రజలను విషజ్వరాలతో ఆసుపత్రుల బారిన పడేస్తూ నరకయాతన కలిగిస్తోంది. కత్తులగూడెం ఎగువన మూడు వార్డులనుంచి మురికికాలువలన్నీ ఇక్కడి గుర్రాలకాలువలోకి కలుస్తూండడంతో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ఆ పేటలోకి వచ్చి పడుతూండడం,నిల్వ ఉండిపోవడంతో విపరీతమైన దోమలు,దుర్గంధాలతో ఆ ప్రాంతవాసులు,ముఖ్యంగా చంటిపిల్లలు,వృద్ధులు తరచూ రోగాలు,వ్యాధులు బారిన పడుతూ ఆస్పత్రులపాలవుతూన్నారు.ఆ ప్రాంత ప్రజలు పడుతున్న నరకయాతనను పిఠాపురం మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళినా కనీసం ఇక్కడికి వచ్చి సమస్యను చూసిపోయింది కూడా లేదని ఆ వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు ఆవేదన చెందారు.

అయితే.,ఈ సమస్యపై బర్నింగ్ టూల్ మినిస్ట్రీన్ స్పందించింది.కత్తులగూడెం ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ఆ మురికికాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ప్రొక్లైనరుతో తీయించే కార్యక్రమాన్ని మినిస్ట్రీస్ చర్చ్ పాస్టర్ కే.ఎలీషా,వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు,ఆ ప్రాంత పెద్దలు,యువకుల పర్యవేక్షణలో చేపట్టారు.ఈ సందర్భంగా పాస్టర్ కే.ఎలీషా,కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు మీడియాతో మాట్లాడుతూ.,ఈ మురికికాలువకు ఇక్కడ్నుంచి అవుట్ లెట్ లేకపోవడం వలనే మొత్తం నాలుగు వార్డుల మురికినీరంతా చెత్తాచెదారంతో ఇక్కడే నిల్వ ఉండిపోతోందని,ఈ కాలువకు అవుట్ లెట్ ఏర్పాటుచేసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ఎమ్మెల్యే,డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ను వారు వేడుకుంటున్నారు.కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడపై మరో కేసు

గుంటూరు

వైకాపా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మీద మరో కేసు నమోదయింది. గుంటూరు నగరం పాలెం పోలీస్ స్టేషన్ లో దువ్వాడపై మాణిక్యాల రావు ఫిర్యాదు చేసారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దువ్వాడపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేసారు. మాణిక్యాల రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

# సింగిరెడ్డిపల్లి లో ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

కమాన్ పూర్

ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తేది:-07 శుక్రవారం రోజున ఉ. 9 గం.ల నుండి సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే అన్నీ రకాల వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ ఌ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు.

కావున సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# క్యూ ఆర్ కోడ్ తో నీలం కార్డులు

హైదరాబాద్, మార్చి 6, (న్యూస్ పల్స్)


తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీపై అప్డేట్ ఇచ్చింది. ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఖరారు చేశారు. లేత నీలి రంగులో కొత్త రేషన్ కార్డును తయారుచేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాను ఖరారు చేశారు. రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రేషన్ కార్డులు పొందిన వారికి కూడా కొత్త కార్డులు అందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ కొత్త నమూనా రేషన్ కార్డులు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. దీంతో ప్రజలు మీ సేవా కేంద్రాలకు క్యూకట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో...కొత్త రేషన్ కార్డులు పొందేందుకు భారీగా దరఖాస్తు చేసుకుంటున్నారుఈ ఏడాది మార్చి 30న ఉగాది పండుగ నిర్వహించుకోనున్నాం. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణి, గ్రామసభలు, మీసేవ కేంద్రాల ద్వారా కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు 13 లక్షల వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, అడ్రస్ మార్పునకు సుమారు 24 లక్షల దరఖాస్తులు వచ్చినట్టుగా అధికారులు వెల్లడించారు. అయితే చాలామంది పాత కార్డులో పేర్లు తొలగించకుండా కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో కొత్త కార్డుల మంజూరు సమస్యగా మారిందని పౌరసరఫరాల శాఖ కీలక సూచనలు చేసింది. కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా వారి పాత రేషన్ కార్డులో పేరు తొలగించుకోవాలని సూచించారు. ఆ తర్వాతే మీసేవ కేంద్రంలో కొత్త వాటికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఒక ఆధార్ నంబర్ కు అనుసంధానమైన మరో కార్డుకు దరఖాస్తు చేసే అవకాశం లేదని అధికారులు తెలిపారు. కొత్త వివాహమైన మహిళలు తమ పుట్టింటి రేషన్ కార్డులో ఉన్న పేర్లు తొలగించుకుని అత్తింటి వద్ద నూతన కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగా పెళ్లైన మహిళలు తమ పుట్టింటి రేషన్ కార్డులో పేరును తొలగించుకునేందుకు తహసీల్దార్‌కు ఒక లెటర్ రాస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. అత్తింటిలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేవారు వివాహ ధ్రువీకరణ పత్రం లేదా పెళ్లి పత్రికను జత చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తైన ఒకటి, రెండు రోజుల్లో పాత కార్డులో పేరు తొలగిస్తారు. అనంతరం కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

# తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించి గేయ రచయిత ఎమ్మెస్ రామారావు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తులసి దాస్ హనుమాన్ చాలీసాను హిందీ నుండి తెలుగులోకి అనువదించి గేయ రచయిత ఎమ్మెస్ రామారావు ఆయన పూర్తిపేరు మోపర్తి సీతారామారావు. ఈయనకు సుందర దాసు అనే బిరుదు ఉంది. ఈయన తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తాహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించాడు. గేయ రూపంలో ఈయన రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము ఎమ్మెస్ రామారావు సుందరకాండ గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఈ రెండూ ఈయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.




ఎమ్మెస్ రామారావు 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య మరియు మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో మరియు గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. రామారావు గారికి 1942 లో లక్ష్మీ సామ్రాజ్యంతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె (వెంకట సరోజిని) మరియు ఇద్దరు కుమారులు (బాబూరావు, నాగేశ్వరరావు)

ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా అనే ఎంకి పాట పాడించారు. ఆ చిత్రంలో నాయక పాత్ర ధరించిన సి.హెచ్. నారాయణరావుకు ఇది గాత్రదానం. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. తరువాత ఈయన దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.

1963 సంవత్సరాంతంలో కొన్ని కారణాల వల్ల మద్రాసు వదిలి రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్(ఎంఈ)లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ.1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువదించారు మరియు తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయరచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబాదులో సహజ కారణాల వల్ల మరణించాడు.

# ఆగని మూగ జీవాల అక్రమ రవాణా

## - యదేచ్చగా కభేళాలలకు తరలింపు.
## - వరుసగా పట్టుబడుతన్న వైనం
## - ఉక్కుపాదం మోపే దిశగా ములుగు జిల్లా పోలిసులు.

ములుగు

: మూగ జీవాల అక్రమ రవాణా మళ్లీ మొదలైయింది. కొంత కాలం పోలీసుల విస్తృత తనిఖీలు, విస్తృత చర్యలతో మౌనం వహించిన మూగ జీవాల అక్రమ రవాణా దారులు అదును చూసి మళ్లీ మూగజీవాల అక్రమ రవాణా షురూ చేసారు. పోలీసులు వీరి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న అక్రమార్కులు మాత్రం మూగజీవాల రవాణాకు కొత్త మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ పోలీసులకు సవాల్ గా నిలుస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా గడిచిన రెండు నెలల వ్యవదిలో పలుమార్లు మూగజీవాలను అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటనలు కనిపిస్తున్నాయి.



యదేచ్చగా కభేళాలకు తరలింపు..

చర్ల నుండి నూగూరు వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాల మీదుగా హైదరాబాద్ లోని కభేళాలకు రోజు రాత్రి సమయంలో మూగ జీవాల అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగుతుంది. మూగ జీవాలను రవాణా చేయడానికి అశోక్ లీ ల్యాండ్, బోలేరో, డీసీఎం, కంటైనర్, లారీ వంటి వాహనాలను వాడుతూ అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగిస్తున్నారు. అయితే మూగ జీవాలను అక్రమంగా తరలించే క్రమంలో చూసేవారికి అనుమానం రాకుండా అక్రమ రవాణా దారులు వాహనాలకు ప్రత్యేక మార్పులు చేసి చెక్‌పోస్టుల మీదుగా మూగజీవాలను ధర్జాగా కభేళాలకు తరలిస్తున్నారు.

ఏస్కార్ట్‌గా ప్రైవైట్ వాహనాలు, ప్రైవైటు వ్యక్తులు..బండికి 3వేలు, 5 వేలు..

మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే అక్రమార్కులు రవాణా సమయంలో ఏస్కార్ట్‌గా ప్రైవైట్ వాహనాలను, ప్రైవైట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మూగజీవాల రవాణా కోనసాగిస్తున్నారు. ఇందులో భాగంగాగానే ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అయన అనుచరులు ఇద్దరు అక్రమ రవాణాను చెక్‌పోస్టులు దాటించండంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే సమయంలో ఈ ముగ్గురు వాహనాలకు కార్లలో ఏస్కార్ట్ గా వ్యవహరిస్తూ చెక్‌పోస్టులు దాటించినందుకు చిన్న వాహనాలకు 3000, పెద్ద వాహనాలకు 5000 వేలు చార్జ్ చేస్తూ మూగ జీవాల రవాణా దారుల నుండి వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మారని తీరు..రూటు మార్చి తరలింపు..

మూగజీవాలను నిబంధనలను ఉల్లాంఘిస్తూ అక్రమంగా తరలించే వారి తీరు మారడం లేదు. పోలీసులు పట్టుకుంటున్నారు అనే సమాచారం ఏస్కార్ట్‌ల ద్వారా తెలుసుకుంటున్న అక్రమార్కులు రూటు మార్చి మూగ జీవాలను తరలిస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వీరు ఏంచుకున్న మార్గాలు. రామన్నగూడెం మీదుగా పస్రాపురం, పస్రాపురం మీదుగా గోగుపల్లి, శివాపురం,చిన్నబోయినపల్లి మీదుగా ములుగు జిల్లా కేంద్రాన్ని దాటిస్తున్నారు.

ఉక్కుపాదం మోపే దిశగా పోలిసుల, వరుసగా పట్టుబడుతున్న వైనం..

మూగ జీవాలను అక్రమంగా కభేళాలకు తరలిస్తున్న వారిపై ములుగు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే గడిచిన రెండు నెలల వ్యవదిలో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను, వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసారు.

రెండు నెలల్లో పట్టుకున్న వివరాలు...

ఫిబ్రవరి 4 వ తేదిన బోలేరో వాహనంలో నిబంధనలను ఉల్లాంఘిసస్తూ మూగజీవాలను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.ఫిబ్రవరి 8 వ తేదిన మూగజీవాలను అక్రమంగా లారీలో తరలిస్తుండగా ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ స్వయంగా పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 2 వ తేదిన 2 డీసీఎం కంటైనర్‌లలో 65 పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి3 వ తేదిన బోలేరే వాహనంలో పశువులను అక్రమంగా తరస్తున్న వాహనాన్ని ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 5 వ తేదీన 4 బొలెరో వాహనాలలో 42 పశువులను వెంకటాపురం సిఐ బండారి కుమార్ పట్టుకుని కేసు నమోదు చేశారు.

# గులాబీ నుంచి ఎవరు

హైదరాబాద్, మార్చి 6, (న్యూస్ పల్స్)

తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. మార్చి 29 నాటికి మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. వీరిలో మహమూద్ అలీ,ఎగ్గె మల్లేశం, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, మిర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 20వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రావటంతో... అధికార పార్టీనే కాదు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా సిద్ధమవుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. సంఖ్యా బలం పరంగా చూస్తే... వారికే మెజార్టీ సీట్లు దక్కనున్నాయి. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా? ఒక్క స్థానానికి 28 మంది సభ్యులను ప్రతిపాదికన తీసుకునే అవకాశం ఉంది. అయితే ఓటింగ్ లో పాల్గొనే వారి సంఖ్యను బటి ఇది మారవచ్చు. అయితే సంఖ్యా బలం ప్రకారం చూస్తే బీఆర్ఎస్ తరపున 38 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే వీరిలో 10 మంది పార్టీ మారారు. ప్రస్తుతం వీరి బలం 28గా ఉంది. వీరి సంఖ్య ప్రకారం.. వీరి ఖాతాలోకి ఒక ఎమ్మెల్సీ సీటు వచ్చే అవకాశం ఉంది. మరో సీటు కోసం అభ్యర్థిని నిలబెడుతుందా..? లేదా అనేది పార్టీ నిర్ణయించే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.బీఆర్ఎస్ ఖాతాలోకి తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ సీటు రానుంది. అయితే ఈ సీటు కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు సామాజిక సమీకరణాలతో పాటు సీనియార్టీ, విధేయత వంటి అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం రిటైర్ అవుతున్న మహ్మముద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇటీవలనే సత్యవతి రాథోడ్ ను విప్ గా నియమించారు. అయితే మరోసారి తనకు అవకాశం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.వీరే కాకుండా బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటంతో పాటు ప్రభుత్వం పోరాడుతున్నారు. ఇక గత ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ పేరును ఖరారు చేసినప్పటికీ.. నాటి గవర్నర్ ఆమోదముద్ర వేయలేదు. దీంతో దాసోజు శ్రవణ్ కు తీవ్ర నిరాశ మిగిలింది.న్యాయ పోరాటం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. అయితే ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేతను కోరుతున్నారంట..!ఇక మరికొంత మంది నేతలు కూడా ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచన ఏ విధంగా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇదే నెలలో పోలింగ్ ప్రక్రియ ఉండటంతో?. త్వరలోనే పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కాంగ్రెస్ లో చిచ్చు పెట్టేసిన మల్లన్న

హైదరాబాద్, మార్చి 6, (న్యూస్ పల్స్)

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతల ఆరోపణలు క్రమంగా పెరుగుతున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న ప్రెస్ మీట్ పెట్టి సంచలన ఆరోపణలు చేశారు. తనను కాంగ్రెస్ నుంచి పంపించడం ద్వారా బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన బీసీ ఉద్యమం మామూలుది కాదని స్పష్టం చేశారు. కులగణన తప్పుల తడక అని తాను నిరూపిస్తాన్నారు. సర్వే విష యం లో ముఖ్యమంత్రికే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించారని ఆరోపించారు. సీఎం కుర్చీకి పునాది వేసింది తానేనన్నారు. మహబూబ్ నగర్‌లో వంశీచంద్ రెడ్డి ఓటమికి రేవంత్ కారణమని కూడా ఆరోపించారు. మల్లన్న ఆరోపణలపై మరో సీనియర్ నేత మధుయాష్కీ స్పందించారు. రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సన్నిహితుడన్నారు. ఆయన ఆరోపణలపై రేవంత్, పీసీసీ చీఫ్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరని.. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను మాత్రం పిలవలేదన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ చేసిన వ్యాఖ్యలను వంశీచంద్ రెడ్డి ఖండించారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే తాను ఓడిపో?యనన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన ఆరోపణలను జానారెడ్డి ఖండించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని.. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదన్నారు. తనను ఎవరు తిట్టినా పట్టించుకోనని.. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరమన్నారు. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. మొత్తంగా తీన్మార్ మల్లన్న రేవంత్, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు కలకలం రేపాయి. ఈ వేడి మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉంది.

# ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

విజయవాడ, మార్చి 6:

ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి నారా భువనేశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...ఇప్పటివరకూ హైదరాబాద్ నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వీలుగా విజయవాడలో ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నామని భువనేశ్వరి తెలిపారు.

ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు

28 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ట్రస్ట్ ను స్థాపించినప్పుడు చంద్రబాబు గారు మాకు ఒకటే మాట చెప్పారు. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ఏ నమ్మకంతోనైతే ఆయన ఈ బాధ్యతలు అప్పగించారో వాటిని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నాము. మాటల్లో చెప్పింది చేసి చూపిస్తున్నాము. ట్రస్ట్ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నానంటే అందుకు మా టీం సభ్యులే కారణం. వారి సహకారం వల్లే ఇది సాధ్యమైంది. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేము పేదలకు సేవ చేస్తున్నామంటే అందుకు దాతల సహకారం మరువలేనిది. విరాళం ఎంతన్నది ముఖ్యం కాదు. పేదలకు అండగా నిలబడాలన్న ఆశయం ఎంతో గొప్పది. 2026 ఫిబ్రవరి నాటికి విజయవాడలో ట్రస్ట్ భవనం నిర్మాణం పూర్తి చేసి సేవలు ప్రారంభిస్తాము. ఈ ట్రస్ట్ భవనంలో ఆఫీస్, బ్లడ్ బ్యాంక్, తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేస్తాము. ఇటీవల విజయవాడలో తలసేమియా బాధితుల సహాయార్థం నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఆ స్పందన మాలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉత్సాహాన్ని కలిగించింది.

ప్రజాసేవ పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తోంది

ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు గారి ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. త్వరలో హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, రాజమండ్రిలో కూడా తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాము. అవి 24 గంటలూ పనిచేస్తాయి. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి. అలాగే కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇచ్చాము. చంద్రబాబు గారు మహిళలు ఆర్థికంగా పైకి రావాలి, వారి కాళ్లపై వాళ్లు నిలబడాలని ఎపుడూ చెబుతుంటారు. డ్వాక్రా ఏర్పాటుతో అది ఆచరణలో చేసి చూపించారు కూడా.

ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి కల్పన

ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్ లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాము. వీటి ద్వారా 20 లక్షలమందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చుయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళఆ డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాము. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాము. పేద, తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆ స్కూల్లో ఉచితంగా విద్య అందిస్తున్నాము. ఇందులో 2 వేల 20 మంది చదువుకుంటున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువు చెప్తాము. చల్లపల్లి స్కూల్లో పిల్లల క్రమశిక్షణ చూస్తే నాకు ఎంతో సంతోషం కలుగుతుంది. పేదలు, తల్లిదండ్రులు లేని వారికి జీవితం విలువ బాగా తెలుస్తుంది. అందుకే వారంతా పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

విపత్తుల్లో ఆపన్నహస్తం

విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందించాము. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీరుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఉచితంగా మందులు, ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ ను నిర్వహిస్తున్నాము. ఇందులో 16 మంది న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు అందుబాటులో ఉంటారు. బీపీ, షుగర్, అధిక బరువు వంటి సమస్యలపై వీరు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తారు. ట్రస్ట్ ద్వారా స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నాము. మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా 7 వేలమందికి పైగా మహిళలు ఆర్థిక ప్రయోజనం పొందారు. ఇందుకోసం రూ. 20 లక్షలు ఖర్చు చేశాము. అలాగే అన్ని దానాల్లో రక్తదానం గొప్పదంటారు. ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశాము. అర్ధరాత్రి తలుపుతట్టినా రక్తం ఇచ్చేందుకు ముందుకొస్తున్న డోనర్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. యుఫోరియా మ్యూజికల్ నైట్ వంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు.

విరాళాలు అందించిన పలువురు దాతలు

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా పలువురు దాతలు విరాళాలు అందించారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ట్రస్ట్ ద్వారా సేవలు ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నారా భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు బెంజిసర్కిల్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు.

# కమలం అంటే పువ్వు కాదు... వైల్డ్ ఫైరేనా

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు చేదు అనుభవం

హైదరాబాద్, మార్చి 6,

తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా విషయాలను చెబుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు స్పష్టమైన సిగ్నల్స్ అన్ని పార్టీలకు పంపించారు. ఇక్కడ మూడు స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఇది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డేంజర్ బెల్స్ లాంటి ఫలితాలు. అందుకే కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి మేల్కోవాల్సిన టైం వచ్చిందని అంటున్నారు విశ్లేషకులు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు ప్రధానమైన గ్యారంటీలు ప్రజలకు ఇచ్చింది. వాటిని అమలు చేయడంలో తడబడుతోంది. అదే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై స్పష్టంగా కనిపించింది. మహిళలకు ఉచిత బస్ హామీ ఒక్కటి తప్ప వేరే పథకాలు ఏవీ కూడా ప్రజలకు సరిగా అందడం లేదన్నది వినిపిస్తున్న మాట. అందుకే తాము ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. వాటిని రూఢీ చేశాయని ఎమ్మెల్సీ ఎన్నికలు అనేది వారి అభిప్రాయం. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతోంది. వచ్చిన రోజే మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేసింది. తర్వాత ఆరోగ్య శ్రీలో రోగాల సంఖ్యతోపాటు అందులో కవర్ అయ్యే సొమ్మును కూడా పెంచింది. అక్కడికి ఏడాది తర్వాత రైతు రుణమాఫీ అమలులోకి తీసుకొచ్చింది. ఇప్పుడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మిగతా పథకాలు అమలుపరిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఖాళీ ఖజానా చూసి నివ్వెరపోయిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆర్థిక స్థితిగతులు తెలియకుండా హామీలు ఇవ్వడం ఏంటనే విమర్శ కూడా ఉండనే ఉంది. అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తికరంగా లేరని అంటున్నారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో స్పష్టమైంది. ప్రజల్లో ఉన్న కాస్త అసంతృప్తిని మరింతగా మండేలా ప్రతిపక్షాల ప్రచారం చేసిందని చెప్పాలి. ఓవైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ డీఎన్ఏలో ఉన్న కుమ్ములాటలు ఇక్కడ కూడా సర్వసాధారణైపోయాయి. బయటకు అందరూ ఒక్కటిగా ఉన్నట్టే కనిపిస్తున్నప్పటికీ లుకలుకలు మాత్రం లోచెదలా పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నాయన్నది నిజం. ఎన్నికల తర్వాత పార్టీ బలోపేతానికి కానీ, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పి కొట్టే ప్రతి వ్యూహం కాంగ్రెస్‌కు లేకుండా పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీకి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లు మారారు. కానీ పార్టీలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ప్రత్యర్థులు దూసుకొస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం తమపై తాము కత్తులు దూసుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవడానికి ఇది కూడా ఓ కారణం. అన్నింటి కంటే ముఖ్యం మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసింది ఏదో తాయిళాలకు ఆశపడి వాళ్లు కాదు. అక్షరాస్యులు. అందరి కంటే ప్రభుత్వంపై వీరు పెట్టుకున్న ఆశలే ఎక్కువ. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ వంటి హామీలు పట్టభద్రులకు ఇచ్చింది కాంగ్రెస్, ఉపాధ్యాయులకు కూడా చాలా హమీలు ఇచ్చింది. ఏ హామీని కూడా నిలబెట్టుకోలేకపోయింది. ఇలాంటి చేదు ఫలితాలకు ఇవి కూడా మరో కారణం. అందుకే వీరు పంపించిన సిగ్నల్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మేల్కొలుపు అంటూ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ సర్కారు ఉన్నప్పుడు పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోయారు. ఆ స్థానంలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. దీనిపై అప్పటి అధికార పార్టీ నేతలు మాట్లాడుతూ.... వాళ్లు తమ ఓటర్లు కారని అందుకే ఓడిపోయామన్నారు. తమ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వాళ్లు మాత్రమే వేరే ఉన్నారని వాళ్లే వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లు వేస్తారని భ్రమ పడ్డారు. కానీ డిగ్రీ చేసిన వాళ్లు మరికొందర్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తారని, వారి ఫ్యామిలీ మెంబర్స్ కూడా పథకాలు అందుకున్న వాళ్లే అన్న సంగతి మర్చిపోయారు. ఇదే వారి ఓటమికి మొదటి అడుగు వేసేలా చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్ రెడ్డి ఏం చెబితే అది జరిగింది. మొత్తం తానే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు ఈ ఓటమి ఆయన అధికారాలకు కత్తెర వేసే ఛాన్స్ లేకపోలేదనే వాదన ఉంది. ఆయనకు బయట శత్రువులు కంటే లోపల అంటే పార్టీలో ఉన్న ప్రత్యర్థులే ఎక్కువగా ఉన్నారు. అది ఆయన కేరీర్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రేవంత్‌పై అధిష్ఠానానికి నమ్మకాలు సన్నగిల్లుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకడం లేదనే మాటలు కూడా వినిపించాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పులు జరగడం సహజమని వాటిని తెలుసుకొని సరి చేసుకొని ముందడుగు వేయడమే అసలైన నాయకత్వ పటిమకు నిదర్శనమని అంటున్నారు. ఓవైపు కాంగ్రెస్‌పై ప్రజల్లో అసంతృప్తి పెరగడమే కాకుండా బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోందనే భావన బలపడటం ప్రభుత్వానికి మంచిది కాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీని లైట్ తీసుకుంటే అసలకే ఎసరు వస్తుందని హెచ్చరిస్తున్నారు.

భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చివరి వరకూ గట్టిగా పోరాడారు. కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది. మొదట్లో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారు. కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చాయి. తర్వాత మళ్లీ అంజిరెడ్డి ముందుకు వచ్చారు.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బలమైన పోటీ ఇచ్చారు. నామినేషన్లు పూర్తయ్యే నాటికి కాంగ్రెస్, బీజేపీ క్యాండిడేట్ల మధ్యే పోటీ ఉంటుందని అనుకున్నా.. ప్రసన్న హరికృష్ణ అనూహ్యంగా మిగతా ఇద్దరు క్యాండిడేట్లకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రాష్ట్రంలో బీసీ నినాదం బలపడుతుండడం, చివరి రెండు రోజుల్లో బీఆర్ఎస్ లీడర్లు హరికృష్ణ కోసం పని చేయడంతో రేసులోకి వచ్చారు. నిజానికి ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం రాలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కూడా ప్లాన్ చేశారు. అది కూడా వర్కౌట్ కాలేదు. దీంతో బీఎస్పీ తరపున బరిలోకి దిగారు. కాంపిటీటివ్ బుక్స్ రచయితగా పేరున్న వ్యక్తి కావడంతో.. గ్రాడ్యుయేట్లకు అందులోనూ ప్రధానంగా నిరుద్యోగులకు ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. చివరి నిమిషంలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కూడా కలిసొచ్చినట్లయింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు. విజయం సాధించిన బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు చేసిన ప్రచారం చేశారు. ఉత్తర తెలంగాణలో పెరిగిన బలం, నిరుద్యోగులు, ఉద్యోగుల్లో బీజేపీ పట్ల సానుకూల ధోరణి ఆ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడ్డాయి

# మహిళలకు బస్సులు

నల్గొండ, మార్చి 6,

మహిళా దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ మహిళలకు శుభవార్త చెప్పింది. ఉపాధి కల్పనలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిసన్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనుంది. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూపంలో రూ.77,220 చెల్లించనుంది ఆర్టీసీ.బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది ప్రభుత్వం. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడవనుండటం దేశంలోనే తొలిసారి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్.మహిళా స్వయం సహాయక బృందాలతో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 అద్దె బస్సులకు సీఎం చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించనున్నారు.మొదటి దశలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో(మహబూబ్ నగర్, కరీంనగర్) మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కేటాయిస్తారు. మొదటి దశలో మహిళా సంఘాల ద్వారా 150 బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. వాటి నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.ఆర్టీసీ బస్సుల కొనుగోలు ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు మొదలైన అంశాలపై అధికారులు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్ ఉంది. ఈ విషయంలో, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలని, వారు కొనుగోలు చేసే బస్సులను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై సిఎస్ వీడియో సమావేశం.

అమరావతి,6 మార్చి:

స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ఖరారుపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి కార్యదర్శులు,శాఖాధిపతులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం క్రమం తప్పకుండా స్వచ్ఛాంధ్ర దివస్ ను నిర్వహించాలని అన్ని శాఖలను ఆదేశించారు.

ఈసమావేశంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ రెడ్డి,సిడిఎంఎ జి.సంపత్ కుమార్,న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కు చెందిన దశరథరామి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా వర్చువల్ గా వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# మీనాక్షి మార్క్...

హైదరాబాద్, మార్చి 6, (న్యూస్ పల్స్)

మీనాక్షి నటరాజన్ వచ్చిన తర్వాత తెలంగాణ కాంగ్రెస్ లో వేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పదవుల కోసం పోటీ పడుతున్న వారికి ట్విస్ట్ ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నియమితులయిన తర్వాత వరసగా జిల్లాల వారీగా సమీక్షలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో పదవుల కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీ పదవులు కావచ్చు. రాబోయే కాలంలో ఖాళీ కానున్న పదవుల విషయంలో ఆమె కీలక నిర్ణయం తీసుకున్నారు... ఇందుకోసం కాంగ్రెస్ లో ఉన్న నేతలను మూడు గ్రూపులుగా విభజించారు. 1. కాంగ్రెస్ లో చేరిన వారిని ఒక గ్రూపు. 2. ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారు ఒక గ్రూపు. 3. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలో జాయిన్ అయిన వారిని మరొక గ్రూపు. ఇలా మూడు గ్రూపులుగా విభజించి పార్టీ ఐడియాలజీని గౌరవించి వారిని అమలు చేసే వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ మూడు గ్రూపులుగా ఏర్పాటు చేయడానికి అవసరమైన బాధ్యతను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పై ఉంచినట్లు తెలిసింది.. కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండటంతో పాటు పార్టీ లైన్ ను ధిక్కరించడమే కాకుండా ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత వచ్చిన నేతలు పైరవీలు చేసుకుని పదవులు పొందేందుకు పెద్దయెత్తున లాబీయింగ్ చేస్తుండటంతో మీనాక్షి నటరాజన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పార్టీకి దీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న నేతలకు ఇక మంచి రోజులు వచ్చినట్లే. అదే సమయంలో అప్పటికప్పుడు వచ్చి పదవులు పొందాలని ప్రయత్నించే వారికి కూడా ఒక రకంగా మీనాక్షి నటరాజన్ షాకిచ్చినట్లే అనుకోవాలి. మొత్తం మీద తెలంగాణ కాంగ్రెస్ లో సమూల మార్పులకు మీనాక్షి నటరాజన్ శ్రీకారం చుట్టబోతున్నట్లే అనిపిస్తోంది. ఈ నిర్ణయం జంపింగ్ జంపాంగ్ లకు షాక్ తగిలినట్లే. పార్టీ పరంగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కూడా ఆమె బాస్. నటరాజన్ పనితీరుపై ఎంత చెప్పుకున్నా తక్కువే. గతంలో తెలంగాణ ఎఐసిసి ఇన్ ఛార్జ్ ల ఎంట్రీ ఓ రేంజిలో ఉండేది.. ఢిల్లీ నుండి హైదరాబాద్ కు దాదాపు అందరూ ఎక్కితే ఫ్లైట్ ..దిగితే ఫ్లైట్.. కండువాలు క్యూ.. వందల్లో బొకేలు..,కాళ్లు మొక్కడం,బ్యాగులు మోయడం..ఇలా ఒకటేమిటి , ఏఐసిసి ఇన్చార్జ్ ప్రసన్నం కోసం కాంగ్రెస్ నేతల పాట్లు అన్నీ ఇన్నీ కావు.. కానీ మీనాక్షి నటరాజన్ మాత్రం వీటికి ఆమడ దూరం ఉంది. పొడద్తులు పడవు, బహుమతులు గిట్టవు. ఒక్కమాటలో చెప్పాలంటే అంచనాలకు అందని గొప్ప వ్యక్తిత్వమున్న అరుదైన రాజకీయ నాయకురాలు.బాధ్యతలు తీసుకున్న రోజే భుజానికి ఓ క్లాత్ బ్యాగ్ తగిలించుకుని , ట్రైన్ లో సాధారణ ప్రయాణికురాలిగా హైదరాబాద్ కు రైల్వే స్టేషన్ లో దిగిపోయారు మీనాక్షి.టిపిసిసి అధ్యక్షుడు సైతం ఆమె ఎంట్రీ చూసి అవ్వాక్కైయ్యారు. అంతేకాదు నా బ్యాగ్ ఎవరూ మొయొద్దు, మీ ఆత్మగౌరవం తగ్గించుకోవద్దు అన్న ఏకైక కాంగ్రెస్ నాయకురాలు .ఈ తరం రాజకీయాల్లో100కు 100శాతం స్వచ్ఛమైన మచ్చలేని నేత మీనాక్షి నాటరాజన్. చూడ్డానికి ఇంత సింపుల్ గా కనిపిస్తున్న..నటరాజన్ పొలిటికల్ ట్రాక్ రికార్డ్ చూస్తే మతిపోవాల్సిందే..మధ్య ప్రదేశ్ ఉజ్జయినీలోని బిర్లా గ్రామ్ నడ్డాలో పుట్టిన నటరాజన్.. ఔజఎ కార్యకర్తగా కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇచ్చి, ఔజఎ అధ్యక్షరాలు, మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస అధ్యక్షురాలు, బిజెపి బాహుబలి లక్ష్మీనారాయణ పాండేను ఓడించిన ఎంపీగా రికార్డ్.. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించడం వరకూ నటరాజ్ అంటే పనితోనే , పని మాత్రమే మాట్లడుతుంది.తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఇటీవల కాంగ్రెస్ లో గ్రూప్ రాజకీయాలు, బహిరంగ విమర్శలు, పార్టీ పరువు తీసేలా హద్దులు దాటుతున్న నేతల తీరు ఎక్కువైయ్యింది. ఆదిలోనే గమనించి , ఇలా వ్యూహాత్మకంగా నటరాజన్ ను రంగంలోకి దించారు రాహుల్ గాంధీ. అధికారం చేయి దాటకుండా నటరాజన్ అనే బ్రహ్మాస్త్రాన్ని తెలంగాణకు పంపారు. ఆమెకు ఏంపీలు, మంత్రులు ఇలా ఎవరైనా డోంట్ కేర్ ,పార్టీ లైన్ దాటితే నిర్దాక్ష్యణ్యంగా గెంటేస్తామంటున్నారట. బాధ్యతలు తీసుకున్న వెంటనే తీన్ మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు. తాజాగా మెదక్



పార్లమెంట్ సమావేశంలో నేతలకు వార్నింగ్. పార్టీలో ఎవరిని విమర్శించాలన్నా అది సమావేశాల్లోనే చెప్పాలని.గొడవలు గాంధీ భవన్ గేటు దాటకూడదని. సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడితే, ఎంపీ అయిన, మంత్రులైనా ఇక ఇంటికే సాగనంపుతానంటూ కరాఖండీగా చెప్పేశారు,తెలంగాణ కాంగ్రెస్ నేతలకు చెమటలు పట్టిస్తున్న మీనాక్షి నటరాజన్ఇలా నా బ్యాగ్ లు మోసి, నన్ను కాకాపట్టొద్దు అన్న మాటల నుంచి కాకలు తీరిన నేతలను సైతం పార్టీ లైన్ లో పెట్టడం వరకూ ఆమె పనితీరు వేరే లెవల్ అని వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలకు చెమటలు పట్టిస్తున్న మీనాక్షి నటరాజన్ స్పీడు చూసిన ప్రతిపక్షనేతలు సైతం వారెవ్వా ఏం లీడర్ భయ్యా అంటున్నారట.

## ఎమ్మెల్యే ఇంటి ఎదుట ధర్నాకు తరలిరావాలి

సిరిసిల్ల రూరల్, మార్చి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్య లను ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీసుకెళ్లి న్యాయం చేయాలని సీఐటీయూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు జీపీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలంటూ గురు వారం వేములవాడలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంటి ఎదుట ధర్నాను చేపట్టను న్నట్లు, దీనికి జిల్లాలోని కార్మికులందరు హాజరుకావాలని కోరారు. జిల్లా అధ్యక్షు డు మల్యాల నర్సయ్య, వర్కోలు మల్లయ్య, బూర శ్రీనివాస్‌గౌడ్, అక్కల అంజాగౌ డ్, లోకిని శ్రీనివాస్, సందేల మహేష్, కంసాని రవీందర్ పాల్గొన్నారు.

## రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్..

కోనరావుపేట, మార్చి 6: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ అంటేనే కాలేశ్వరం అని అంటూ కేటీఆర్ రైతులను మభ్య పెడుతూ



మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ అలానే ఉంటే సిరిసిల్ల పరిధిలోని గి రిజన తండాకు సాగునీరు అందించే వాడని కేటీఆర్ పిట్టకథలు చెబుతున్నాడని అన్నారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉంటూ సిరిసిల్ల నియోజకవర్గంలో ఏ ఒక్క గుంటకు కూడా నీరు అందించలేదన్నారు. వేసవిలో నీరు అందించి రైతుల ను ఆదుకోవాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తంకు మార్‌రెడ్డి ఉమ్మడి జిల్లా మంత్రులతో మాట్లాడి గిరిజన తండా గుట్టల వరకు కాలువ ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మల్కపేట రిజర్వాయర్‌కు బాకాయి పెట్టిన 11 కోట్ల డబ్బులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చాడన్నారు. రైతులకు ఎల్లంపల్లి ద్వారా నీరందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి మా ర్కెట్ కమిటీ చైర్మన్ కచకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా తోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాచీన పునాదులపైనే ఆధునిక భాష వికాసం

సిరిసిల్ల రూరల్, మార్చి :: ప్రాచీన తెలుగు భాష పునాదులపైనే ఆధునిక భాష వికాసం ఆధారపడి ఉందని శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్సుఅండ్‌సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం, ప్రాచీన తెలుగువిశిష్ట అధ్యయనకేంద్రం నెల్లూరు సం యుక్త నిర్వహణలో కరీంనగర్‌లో 'తెలంగాణ ప్రాచీన వ్యాయం అవలోకనం' రెండురోజుల జాతీయ



సదస్సు ప్రారంభమైంది. ఈ ప్రారంభసమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మాట్లాడితేనే భాషలు మనుగడలో ఉంటాయని అందరం తెలుగులో మాట్లాడితేనే తెలుగు భాష కలకాలం వర్ధిల్లుతుందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ తొలితెలుగు కంద పద్యాన్ని గుండెల మీద మోస్తున్న కరీంనగర్ గడ్డమీద ఈ సదస్సును నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రాచీన వ్మాయం మహోత్కృష్టమైనదని ఈ సదస్సు వేదికగా ఆ మహాకవులను, వారి గ్రంథాలను స్మరించు కోవడం అదృష్టం అన్నారు. సదస్సు ప్రాయోజకులు, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాల కులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ మాట్లా డుతూ తెలుగుభాషా వికా సానికి జరిగే కార్యక్రమం ఏదైనా నిర్వహించడానికి ప్రాచీన విశిష్టఅధ్యయనకేంద్రం నెల్లూరు ముందుంటుం దని అన్నారు. ప్రముఖ చారిత్రక పరిశోధకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి బొమ్మలమ్మగుట్టలో ఉన్నటు వంటి త్రిభాషా శాసనంలో ఉన్న పద్యాలే తెలుగు ప్రాచీన హోదాకు ఆధారాలని వివరించారు. అందుకు కరీంనగర్‌వాసులు గర్వించాలని అన్నారు. ఈ జాతీయసదస్సులో దేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి ఔత్సాహికపరిశోధకులు సుమారుగా 70మంది తమ పరిశోధకపత్రాలను సమర్పించడానికి వచ్చారని తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ తెలిపారు.డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ సంగనభట్ల నరసయ్య, విశ్రాంతప్రాచార్యులు సభాధ్యక్షులుగా డాక్టర్ సిహెచ్ లక్ష్మణ్ చక్రవర్తి ప్రధానవక్తగా పాల్గొన్నారు.

# డీఎస్పీ కార్యాలయం మంజూరెప్పుడో

–హుజూర్‌నగర్) హజూర్‌నగర్ డివిజన్‌లో డివిజన్‌లో పాలకవీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మఠంపల్లి, చింతలపాలెం మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో కలిపి సుమారు 2,53,113 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,22,664 మంది, మహిళలు 1,30,432 మంది, ట్రాన్స్‌జెండర్స్ 17 మంది ఉన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే



జనాభాకు అనుగుణంగా కొత్త పోలీసస్టేషన్లు ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. అయితే జనాభా పెరగడంతో కొత్త మండలాలతో పాటు పంచాయతీల సంఖ్యా పెరిగింది. ప్రతీ మండలంలో 30 నుంచి 40 వేల మంది ఓటర్లు ఉండగా వాటికి అనుగుణంగా పోలీసస్టేషన్లను పెంచాల్సి ఉంది. ఈ నేపథ్యంలో హుజూర్‌నగర్ డివిజన్ ప్రాధాన్యాన్ని గుర్తించి డీఎసపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు సర్కిల్ కార్యాలయాలకు డిమాండ్లు

ప్రస్తుతం హుజూర్‌నగర్‌లో సీఐ కార్యాలయం ఉంది. సీఐ పరిధిలో గరిడేపల్లి, పాలకవీడు, నేరేడుచర్ల, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో మిగిలిన మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలు కోదాడ రూరల్ సర్కిల్ పోలీసపరిధిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడు మండలాలను కలిపి హుజూర్‌నగర్‌లో డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో పాటు మరో రెండు సర్కిల్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనలు ప్రజల నుంచి వస్తున్నాయి. మేళ్లచెర్వు, చింతలపాలెం, మఠంపల్లి మండలాలను కలిపి ఒక

సర్కిల్ కార్యాలయం, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాలను కలిపి నేరేడుచర్ల సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలంటున్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ టౌన్, రూరల్ మండలాలను కలిపి హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయాన్ని విభజించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. మొత్తం మూడు సర్కిల్ కార్యాలయాలతో పాటు మహిళా, ట్రాఫిక్ పోలీసస్టేషన్లను పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఆయా పోలీస్ కార్యాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

హుజూర్‌నగర్‌లో డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. 2019 ఉపఎన్నిక సమయంలో ఆర్డీవో, డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని 100 మంది న్యాయవాదులు నామినేషన్లు వేసేందుకు ప్రయత్నించారు. అప్పటి సీఎం కేసీఆర్ రెండు కార్యాలయాలను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చి కేవలం ఆర్డీవో కార్యాలయం మాత్రమే మంజూరుచేశారు. డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామంటూ కాలయాపన చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసి కక్షిదారులు సత్వర సేవలు పొందేందుకు సహకారం అందించాలి.

# ప్రభుత్వ భూములకు అక్రమ పట్టాలు

మంచిర్యాల, మార్చి 6 : ప్రభుత్వ భూములకు అక్రమ పట్టాలు పుట్టుకొచ్చిన ఘటన ఇటీవల దండేపల్లి మండలం అదుగుల పేటలో వెలుగు చూసింది. సర్కారు భూములను అక్రమంగా కట్టబెట్టిన అధికారులు వాటికి లావుణి పట్టాలు జారీ చేశారు. పైగా అసైన్‌మెంట్ కమిటీ ప్రమేయం లేకుండానే నేరుగా మండల రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేయడం గమనార్హం. అక్రమంగా లావుణి పట్టాలు జారీ చేయడమేగాక వాటికి పాసుపుస్తకాలు కూడా పుట్టుకురావడం కొసమెరుపు. ఆ పుస్తకాల ఆధారంగా లబిదారులు లక్షల రూపాయల బ్యాంకు రుణాలు కూడా పొందడం మరో ట్విస్టు. ఈ మొత్తం వ్యవహారం వెనుక లక్షల రూపాయలు చేతులు



మారినట్లు ప్రచారం జరుగుతోంది.

55 ఎకరాలు అన్యాక్రాంతం.....

దండేపల్లి మండలం అందుగులపేటలో సర్వే నంబర్లు 9, 49లో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. అందులో అసైన్‌మెంట్ చట్టాన్ని తుంగలో తొక్కుతూ గ్రామానికి చెందిన 50 మంది పేర్లను అక్రమంగా రికార్డుల్లో నమోదు చేసిన మండల రెవెన్యూ అధికారులు వారి పేరిట 55 ఎకరాలకు పట్టాలు జారీ చేశారు. సర్వే నంబర్ 9లో 28 ఎకరాలకు పట్టాలు పుట్టుకురాగా, సర్వే నంబర్ 49లో మరో 27 ఎకరాలు ఇతరుల పేరిట పట్టాలుగా మారాయి. సదరు భూముల ధర బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా ఎకరా రూ. 50 లక్షల పై చిలుకు పలుతుండగా, స్థానిక నాయకులు కొందరు సహకారంతో అధికారులు పట్టాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే...

ప్రభుత్వ భూములను ఇతరుల పేరిట లావుణి పట్టాగా మార్చాలంటే అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం ఉండాలి. రెవెన్యూ డివిజన్ పరిధిలో అసైన్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యవహరిస్తుండగా, కన్వీనర్‌గా ఆర్డీవో, సభ్యుడిగా మండల తహసీల్దార్ ఉంటారు. వారి ఆమోదంతో ఎలాంటి జీవనాధారం లేని నిరుపేద వర్గాలకు చెందిన ఎస్టీ, ఎస్టీ, బీసీ కులస్థులకు నిబంధనల మేరకు ప్రభుత్వ భూములను సాగు చేసుకునేందుకు అసైన్ చేసే వెసులుబాటు ఉంది. అయితే ఇందుకోసం ముందుగా గ్రామంలో అర్హులుగా పేర్కొంటూ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తీర్మానం ఆధారంగా అసైన్‌మెంట్ కమిటీ సమావేశం కావాల్సి ఉంటుంది. అసైన్‌మెంట్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తారు. ఆ సమావేశంలో దరఖాస్తుదారుల అర్హతలను బట్టి భూములను కేటాయిస్తారు. అయితే జిల్లాలో చివరిసారిగా 2012-13లో అసైన్‌వెంట్ కమిటీ సమావేశం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఎక్కడాకూడా అసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయకపోగా, ప్రభుత్వ భూములకు లావుణి పట్టాలు జారీచేసే ప్రక్రియ నిలిచిపోయింది. అయినప్పటికీ రెండు, మూడు సంవత్సరాల వ్యవధిలో ఏకంగా 50 మందికి 55 ఎకరాల భూమిని పట్టాలు చేయడం గమనార్హం. ఈ పట్టాలన్నీ తహసీల్దార్ పేరిట జారీ కావడం కొసమెరుపు. గ్రామంలో కొందరి పేరిట అక్రమ పట్టాలు జారీకాగా, ఈ తతంగం వెనుక కొందరు నాయకుల చేతివాటం ఉందన్న ప్రచారం జరుగుతోంది. పట్టాలు జారీ అయిన లబ్ధిదారుల్లో కొందరు తమ పేర్లపైకి భూములు ఎలా వచ్చాయో తెలియదని వాదిస్తుండగా, అలా పట్టాలు పుట్టుకురావడం వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు సైతం లోతుగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మేనిఫెస్టోలోని హామీలు అమలుచేయాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలని, మంత్రివర్గ విస్తరణలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రిగా అవ కాశం ఇవ్వాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవ య్య కోరారు. బుధవారం సిరిసిల్ల పట్టనం మున్నూరు కాపు పటేల్ కళ్యాణ మండపంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవన్న అధ్యక్షతన జిల్లా ముఖ్యనాయకుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడా రు. రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మున్నూరు కాపు బిడ్డ ఆది శ్రీనివాస్‌కు ప్రభుత్వం



అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీ వంగా తీర్మానం చేసి ముఖ్యమంత్రికి పంపిస్తామన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ నుంచి కూడా తీర్మానం చేసి ఆరు నెలలు క్రితం మంత్రిగా ఆది శ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం కులగణనలో మున్నూరు కాపులు 28లక్షలు ఉన్నారని చూపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో కేవలం 13 లక్షల 60వేల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నా రని చూపించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా 4 కోట్ల 23 లక్షల మందిలో కేవలం మున్నూరు కాపులు మూడున్నర శాతం ఉన్న ట్లు చూపడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మున్నూరు కాపుల జనాభాపై రీసర్వే చేయించాలని సంఘం పక్షాన కోరుతున్నామన్నారు. మున్నూరు కాపుల సంఖ్య అనేది తగ్గిపోయిందని, రచ్చబండ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ 33 జిల్లా ల్లోని కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. తెలంగాణ వచ్చాక జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మున్నూరు కాపులు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉండే వారని, ప్రస్తుతం తగ్గిపోయారని అన్నారు. గత ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్, బాలబాలికల వసతిగృహాలు, సంఘాలకు స్థలాలను ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నామాల పోశెట్టి, జిల్లా మహిళ అధ్యక్షు రాలు కల్లూరి చందన, సిరిసిల్ల, వేములవాడ పట్టణ అధ్యక్షులు అగ్గి రాములు, ఇప్పపూల అజయ్, రుద్రంగి మార్కెట్ కమిటి చైర్మన్ చెలు కల తిరుపతి, నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, గంభీరావుపేట మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు, సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు మారం కుమార్, సంఘం జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఆదాయం అంతంతే

వేములవాడ: దక్షిణ కాశీగా పేరొందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ఏటా జరిగే మహాశివరాత్రి జాతరకు యంత్రాంగం కోట్ల రూపాయలను భక్తుల సౌకర్యాల కోసం వెచ్చిస్తోంది. కాగా ఖర్చుకు తగిన ఆదాయం రావడం లేదు. గత నెల 25 నుంచి 27 వరకు ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనాతో ఆధ్యాత్మికత ఉట్టి పడేలా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసినప్పటికీ ఆ స్థాయిలో భక్తులు రాలేదు. మూడు రోజుల వేడుకలకు సుమారు మూడున్నర లక్షలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని వివిధ రకాల మొక్కులు చెల్లించుకుని వెళ్లారు.

# అర్హులందరికీ 'ఉపాధి' కల్పించాలి

లక్షెట్టిపేట, మార్చి 6): మండలంలోని గ్రామ్లా లో ఉపాధిహామీ పనులు లేవని ఏవరూ చెప్పకూడదని ఎంపీడీ వో సరోజ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో మీటింగ్ మాలులో బుధవారం ఉపాదిహామీ సిబ్బందితోపాటు పంచాయతీ సెక్రెటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ 80మంది, మేట్‌లు ఉన్న గ్రామాల్లో 40మందికి తక్కువ కాకుండా ప్రతీరోజు పనులు చేపట్టాలన్నారు. పంచా యతీ సెక్రటరీలతో పాటు గ్రామ పెద్దల సమన్వయంతో పనులు సృష్టించుకోవాలని ఆదేశించారు. ప్రతీ గురువారం లేబర్ ఇంప్రూమెంట్ చేపట్టకపోతే సిబ్బందిపై ఉన్నతాధి కారులకు నివేదికను పంపించడంతో పాటు శాఖపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యద ర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

: మండలంలోని పొక్కూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీపనులను బుధవారం ఈజీఎస్ ఏపీవో గంగాభవానీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు కొలతల ప్రకారం పనిచేస్తే ఒక కూలీకి రూ. 300 చెల్లించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే పనిచే యాలని తెలిపారు. జాబ్‌కార్డు ఉ



న్న వారు పశువుల కొట్టాలు, మేకల కొట్టాలు, కోళ్ల షెడ్లు, అజోల్లా గడ్డి పెంపకం, నాడెపు కంపోస్టు ఫిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆమె వెంట టీఏ రవికుమార్, ఎఫ్ఏ వెంకటస్వామి ఉ న్నారు.

# అన్నదాత అరిగోస

## అందని గూడెం లిఫ్ట్, కడెం కాలువల నీళ్లు

%మంచిర్యాల, మార్చి 6బీ ఈ చిత్రంలో ఎండిపోయిన పొలాన్ని చూపిస్తున్న యువరైతు పేరు గంతుల చందు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం అల్లీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముక్కాసిగూడ గ్రామస్తుడు. మంచిర్యాల జిల్లాలోని గూడెం లిఫ్ట్ పెద్ద కాలువ, కడెం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా నీళ్లొస్తయని ఆశపడి ఎకరంన్నరలో వరిసాగు చేసిండు. ఈ కాలువల నీళ్లు చుట్టుపక్కనున్న ఊర్లలోకి వచ్చినా చాలు.. ఊట ఉంటదనుకున్నడు. ఒర్రెలో పొక్లింగ్‌తో గుంత చేసి పొలం పారిస్తననుకున్నడు. కానీ, గత యాసంగి సీజన్ మాదిరిగానే ఈ సీజన్‌లోనూ అటు పెద్దకాలువ నీళ్లు, ఇటు కడెం నీళ్లు చుట్టుపక్కనున్న ఊళ్లలోకి రాలేదు. దీంతో పోయినేడు మాదిరిగానే ఈ ఏడాది కూడా కండ్ల ముందే పంట



ఎండిపోతుంటే చూడలేక రూ.రెండు లక్షలు పెట్టి బావి తవ్విస్తున్నడు. గతేడాదే రూ.రెండు లక్షలు ఖర్చు చేసి బోర్ వేయిస్తే అది ఫెయిలైంది.

సరిపడా నీళ్లు రాక పోయినేడు పంట చేతికిరాలేదు. అందుకే ఈసారి బావి తవ్విస్తున్నడు. అంటే రెండేళ్లలో ఎకన్నరం పొలం కోసం రూ.నాలుగు లక్షల దాకా ఖర్చు పెట్టిండు. పోనీ, ఈ ఏడాదైనా బావి తవ్వితే నీళ్లొస్తయనుకుంటే ఇప్పటికే పంటంతా వల్లిపోయింది. ఇప్పుడు నీరు పెట్టినా చేతికొస్తదన్న గ్యారంటీ లేదంటూ చందు నిట్టూర్చాడు. ఇలా ఈ ఒక్క రైతే కాదు.. ముక్కాసిగూడలో అనేక మంది తీవ్రంగా నష్టపోయే దుస్థితి దాపురించింది.అందని భగీరథ నీరు.. బావి నీరే దిక్కు..నీటి కోసం తిప్పలు పడుతున్న గిరిజన బిడ్డలుబజార్‌హత్నూర్ మండలంలోని చింతకర్ర గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గిరిజన బిడ్డలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులకోసారి మూడు, నాలుగు బిందెలే రావడంతో 40 కుటుంబాల వారు అవస్థలు పడుతున్నారు. దీంతోపాటు జాతర్ల, అందుగూడ, కొత్తగూడ గ్రామల్లోని ట్యాంకులు నిండిన తరువాత చింతకర్ర గ్రామానికి చేరుకుంటాయి. దీనికి చింతకర్ర ఎత్తు ప్రదేశంలో ఉండడంతో ట్యాంకు సరిగా నిండకపోవడంతో నీటి ఇబ్బంది ఏర్పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో గ్రామానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ బావి నుంచి నిత్యావసరాల కోసం నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటిని సక్రమంగా అందించే విధంగా చూడాలని అడవిబిడ్డలు కోరుతున్నారు.

చెరువులు నింపకే ఎండుతున్న పంటలు..

దండేపల్లి మండలం ముక్కాసిగూడ రైతులకు యాసంగి సాగు నీళ్లు రావాలంటే వానకాలంలో కడెం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నుంచి వచ్చే నీటితో అల్లీపూర్ చెరువును నింపాలి. కానీ, ఈ ఏడాది వానకాలంలో చెరువును నింపలేదని రైతులు చెబుతున్నారు. అల్లీపూర్ చెరువు నిండితే వానకాలం సాగు చేసేటోళ్లం. ఎండాకాలం కడెం డిస్ట్రిబ్యూటరీ కాలువ నీళ్లు తాళ్లపేట, మాకులపేట వరకు వస్తే అల్లీపూర్ చెరువులో కొంత నీరు ఉండి మా ఒర్రెలో ఊట వస్తుండే. కానీ ఇప్పుడు జన్నారం మండలం తపాల్‌పూర్ వరకే కడెం నీళ్లు వస్తున్నయ్. అది కూడా 15 రోజులు ఇస్తున్నరు, 15 రోజులు బంద్ చేస్తున్నరు. మా ఊరు దాకా అవి చేరడం లేదు. పోనీ ఇటు పక్కనున్న గూడెం లిఫ్ట్ నీట్కళ్లైనా వస్తాయనుకుంటే అవి మ్యాదరిపేట్, మామిడిపల్లి వరకే వస్తున్నయ్. అట్లా కాకుండా తాళ్లపేట దాకా ఆ నీరు వస్తే అట్లనన్న ఒర్రెలో ఊట వస్తుండే%ూ% దాన్నే తోడుకొని సాగు చేసేటోళ్లం.

దాదాపు రెండు సీజన్‌లుగా ఆ పరిస్థితి లేదు. అందుకే మా పంటలు ఎండిపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వారం, పది రోజుల్లో పంటలు పూర్తిగా ఎండిపోతాయని వాపోతున్నారు. దాదాపు 50 ఎకరాలు నీరు లేక ఎండిపోయి ఎడారి అయిపోతాయంటున్నారు. ప్రస్తుతం అల్లీపూర్ చెరువులో కొంత నీరున్నా.. అవి తూము ఎత్తు కంటే దిగువకు ఉన్నాయని, తూములో నుంచి బయటికి వచ్చే నీళ్లు లేవని, చెరువులో పంప్ వేసి తీద్దామంటే చేపలు పెంచేటోళ్లు ఒప్పుకోవడం లేదంటున్నారు. కడెం నీళ్ల మా ఊరు దాకా వచ్చేలా చేయాలంటూ వేడుకుంటున్నరు. గతంలో మాదిరిగా వానకాలంలో చుట్టుపక్కనున్న చెరువులు నింపకపోవడం వల్లే పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు చెప్పుకొస్తున్నారు.

అందని భగీరథ నీరు.. బావి నీరే దిక్కు..

నీటి కోసం తిప్పలు పడుతున్న గిరిజన బిడ్డలుబజార్‌హత్నూర్ మండలంలోని చింతకర్ర గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గిరిజన బిడ్డలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులకోసారి మూడు, నాలుగు బిందెలే రావడంతో 40 కుటుంబాల వారు అవస్థలు పడుతున్నారు. దీంతోపాటు జాతర్ల, అందుగూడ, కొత్తగూడ గ్రామల్లోని ట్యాంకులు నిండిన తరువాత చింతకర్ర గ్రామానికి చేరుకుంటాయి. దీనికి చింతకర్ర ఎత్తు ప్రదేశంలో ఉండడంతో ట్యాంకు సరిగా నిండకపోవడంతో నీటి ఇబ్బంది ఏర్పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో గ్రామానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ బావి నుంచి నిత్యావసరాల కోసం నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటిని సక్రమంగా అందించే విధంగా చూడాలని అడవిబిడ్డలు కోరుతున్నారు.

%-% బజార్‌హత్నూర్, మార్చి 5కోటి ఆశలతో వరి సాగు చేసిన ముక్కాసిగూడ రైతాంగానికి చివరకు నిరాశే మిగులుతున్నది. గూడెం లిఫ్ట్ పెద్ద కాలువ, కడెం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా నీరందక.. భూగర్భ జలాలు అడుగంటి పొట్ట దశకు వస్తున్న వరి కళ్లముందే ఎండిపోతుండగా, దిక్కుతోచని పరిస్థితి నెలకొన్నది.

# ఇందిరమ్మ ఇంటిపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు

వాంకిడి, మార్చి 6: ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు వాంకిడి ఎంపీడీవో వీ. ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్పూర్ గ్రామ పంచాయతీలోని బోర్డా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఆయన సమావేశమయ్యారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని.. త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు హౌసింగ్ ఏఈ రత్నం మార్కవుట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరణ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఖ

# ప్యాకెట్ పాలల్లో కల్తీ.. తనిఖీల్లో వెల్లడి

వరంగల్ వరంగల్ నగరంలో విక్రయిస్తున్న వివిధ రకాల కంపెనీలకు చెందిన ప్యాకెట్ పాలల్లో కల్తీ జరుగుతున్నట్లు వెల్లడైంది. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నగర ఆహార భద్రత అధికారి మౌనిక బుధవారం వరంగల్ నగర పరిధిలో విక్రయిస్తున్న 19 ప్రైవేటు కంపెనీలకు చెందిన పాల ప్యాకెట్ నమూనాలను సేకరించారు. వాటిపై ముద్రించిన వివరాలకు అందుకనుగుణంగా నాణ్యత తెలుసుకునేందుకు



హనుమకొండలోని ప్రభుత్వ విజయ డెయిరీలోని ల్యాబ్‌లో పరీక్షించారు. పాలు ఎక్కువ రోజులు నిలువ ఉండేందుకు కాస్టిక్ సోడా కలిపినట్లు గుర్తించారు. కొన్ని కంపెనీలకు చెందిన పాలల్లో హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను కలిపినట్లు గుర్తించారు. ప్రభుత్వ సంస్థ విజయ డెయిరీ పాల ప్యాకెట్లను పోలిన కంపెనీలకు చెందిన పాలల్లో నాణ్యతా లోపంతో పాటు కల్తీ జరిగినట్లు వినియోగదారుల మండలి ప్రతినిధులు వెల్లడించారు. పలు కంపెనీలకు చెందిన ప్యాకెట్ పాలల్లో వెన్నశాతం ముద్రించిన దానికన్నా తక్కువ ఉంది. అనంతరం వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో ప్యాకెట్ పాల కల్తీ, నాణ్యత గురించి వినియోగదారు మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, జిల్లా ఆహార భద్రత అధికారి మౌనిక వినియోగదారులకు అవగాహన కల్పించారు. విజయ డెయిరీ డీడీ శ్రవన్‌కుమార్, మేనేజర్ ప్రదీప్, వినియోగదారుల మండలి ప్రతినిధులు రావుల రంజిత్‌కుమార్, నల్లా రాజేందర్, చిలువేరు ప్రవీణ్, బేతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీటితో మామూలుగా ఉండదు..

వరంగల్‌క్రైం, నేర పరిశోధనలో పోలీసు జాగిలాల పాత్ర చాలా కీలకం. ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలు వాసనను పసిగట్టి నేరస్థులను పట్టించడంలో ఎంతో కృషి చేస్తున్నాయి. బెల్జియన్ మాలినోస్ జాతి శునకం పేలుడు పదార్థాలను, గోల్డెన్ రిట్రీవర్ జాతికి చెందిన శునకం దొంగలను పట్టుకోవడంలో దిట్ట. పోలీసులు నేర పరిశోధనకు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ జాతికి చెందినవి ధృడంగా ఉంటూ.. చాలా తెలివిగా వ్యవహరిస్తాయి. వేగంగా స్పందిస్తాయి. ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమిషనరేట్ 17 జాగిలాలు ఉన్నాయి. గతంలో 12 ఉండగా.. తాజాగా ఐదు వచ్చాయి. పది నుంచి పదిహేను మంది సిబ్బంది వీటిని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. ప్రతి రోజు విటమిన్లు, ప్రొటీన్లతో కూడిన పోషకాహారం అందిస్తున్నారు. వీటికి రోజుకు రూ.500 నుంచి రూ.750 వరకు ఖర్చు పెడుతున్నారు. జిల్లాలో సుమారు 200 కేసులను ఛేదించేందుకు శునకాలు సహకరించాయని పోలీసు అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక శిక్షణ..

గత నెలలో హైదరాబాద్ మోయినాబాద్‌లోని కేంద్రంలో ఎనిమిది నెలల పాటు శిక్షణ పొందిన ఐదు జాగిలాలు వరంగల్ పోలీస్ కమిరేట్‌కు వచ్చాయి. వాటి వయస్సు ఏడాది ఉంటుంది. ఇవి వాసన గుర్తించడం, నిందితులను పసిగట్టడం, అసాంఘిక శక్తులు ఎక్కడైనా పేలుడు పదార్థాలు దాచిపెడితే వాటిని గుర్తించడం తదితర ఏడు అంశాల్లో వాటికి శిక్షణ ఇచ్చారు. అదే విధంగా సిబ్బందికి కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తారు. జాగిలాల ఆరోగ్య సంరక్షణ, వాటితో వ్యవహరించే తీరుపై పశువైద్యులు అవగాహన కల్పిస్తారు. పోలీస్ కమిషనరేట్ సిబ్బంది కూడా ప్రత్యేక శిక్షణ పొందివచ్చినవారు ఉన్నారు. ప్రముఖుల పర్యటన సమయాల్లో ఈ జాగిలాల పాత్ర ఎంతో అవసరం ఉంటుంది. నేతల పర్యటన స్థలాల్లో ముందుగా శునకాలతో తనిఖీ నిర్వహిస్తారు. ఏమైనా పేలుడు పదార్థాలు, బాంబులు ఉన్నట్లు గుర్తిస్తే.. వెంటనే బాంబ్‌స్క్వాడ్ వాటిని నిర్వీర్యం చేస్తాయి.




# వివాదాల పరిష్కారానికి సరికొత్త వేదికలు

వరంగల్ గతంలో ఎలాంటి పంచాయితీ అయినా రచ్చబండ వద్ద పరిష్కరించేవారు. ఇప్పుడు అదే తరహాలో వివాదాల పరిష్కారానికి న్యాయసేవాధికార సంస్థ అడుగులు వేస్తోంది. వివిధ కారణాలతో దూరమైన దంపతులను కలపడం, తల్లిదండ్రుల అండలేని ప్రేమ జంటలకు రక్షణ కల్పించడం, కౌన్సెలింగ్, ఆసుపత్రులు, వసతిగృహాలు ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ న్యాయసేవాధికార సంస్థ ప్రజలకు దగ్గరవుతోంది. తాజాగా కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

సత్వర న్యాయం కోసం..

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే న్యాయవిజ్ఞాన సదస్సులు, జైలు లోక్ అదాలత్, జాతీయ లోక్ అదాలత్, ప్రతిరోజు లోక్ అదాలత్, ప్రీ లిటిగేషన్, మీడియేషన్ కౌన్సెలింగ్, పారాలీగల్ వాలంటీర్ల నియామకం, డిఫెన్స్ కౌన్సెలింగ్ సిస్టమ్ తదితర విభాగాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు పైసా ఖర్చులేకుండా సత్వర న్యాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారు.

తాజాగా బాధితుల వద్దకే వెళ్లి వారి సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో మీడియేషన్ చట్టం 2023 కింద 'కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాలు' ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నిజామాబాద్‌లో ఈ వ్యవస్థ కొనసాగుతుండగా.. ఓరుగల్లులోనూ కేంద్రాలను త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

8న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాలను ప్రారంభించేందుకు ఈ నెల 8న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ వరంగల్ రానున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలాగీతాంబ పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ సదన్‌లో బుధవారం కమ్యూనిటీ మీడియేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించాలని సామాజిక వర్గాలకు చెందిన మీడియేటర్లను కోరారు. పూర్తి వివరాలను శనివారం కాళోజీ కళా క్షేత్రంలో ప్రారంభం కానున్న మీడియేషన్ కేంద్రాల సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి వివరిస్తారన్నారు. న్యాయవాదుల సంఘాల అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్, మాతంగి రమేశ్‌బాబు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందుల విక్రయ ముఠా అరెస్టు

వరంగల్‌క్రైం, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న వివిధ బహుళ జాతి కంపెనీలకు చెందిన పేర్లతో నకిలీ పురుగు మందులు తయారు చేసి విక్రయిస్తున్న ముఠాను వరంగల్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వారి నుంచి రూ.34 లక్షల విలువైన నకిలీ పురుగుల మందులు, రెండు కార్లు, ఐదు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.



కమిషనరేట్లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి.. హైదరాబాద్ కుషాయిగూడకు చెందిన పిల్ల నాగవెంకట రంగారావు, లక్డీకాపూల్‌కు చెందిన ముద్దంగుల ఆదిత్య, పిట్ల నవీన్, కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన కాట్రగౌడ భాస్కర్‌రెడ్డి, మిర్యాలగూడ జిల్లా కేంద్రం ఇందిరమ్మ కాలనీకి చెందిన దూదిమెట్ల శ్రీధర్ ముఠాగా ఏర్పడ్డారు. హైదరాబాద్‌లో ముడి సరకులు కొనుగోలు చేసి చర్లపల్లి ప్రాంతంలోని గోదాంలో నకిలీ పురుగు మందులు తయారు చేసి, ప్రముఖ కంపెనీలకు చెందిన లెబుల్స్ వేసి రైతులకు విక్రయిస్తున్నారు.

ఇలా చిక్కారు..: వరంగల్ మట్టెవాడ ఠాణా పరిధి గోపాలస్వామి ఆలయం సమీపంలో బుధవారం పోలీసులు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో నిందితుల్లో ఒక్కరైన కాట్రగౌడ భాస్కర్‌రెడ్డి కారులో నకిలీ పురుగుల మందులను గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొన్నారు. అతడిచ్చిన సమాచారంతో సమీపంలోనే మరో కారులో ఉన్న మిగిలిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మందులు హైదరాబాద్‌లో తయారు చేస్తున్నట్లు చెప్పడంతో టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు చర్లపల్లిలోని గోదాంపై దాడి చేసి పెద్ద ఎత్తున వివిధ కంపెనీల లెబుల్స్ ఉన్న మందులు, బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామని సీపీ తెలిపారు. నిందితులను పట్టుకొని నకిలీ పురుగుల మందులను స్వాధీనం చేసుకున్న సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్, ఇన్‌స్పెక్టర్లు ఎస్.రాజు, గోపి, ఎస్సైలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏవో సల్మాన్ పాషాలను పోలీస్ కమిషనర్ అభినందించారు.



# స్థలం లేని పేదలకు గూడేదీ?

కరీంనగర్ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటిని కట్టించేందుకు ముందుకొస్తుండగా.. పట్టణాల్లో స్థలాలు లేని వారు, పక్కా ఇళ్లు లేని వారంతా గందరగోళానికి గురవుతున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించనున్నారు. నియోజకవర్గానికి పల్లెటూరులో 70 శాతం మందికి స్థలాలు ఉండగా పట్టణాలు, నగరంలో దానికి భిన్నంగా ఉంటోంది. అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ శాశ్వత నివాసం వస్తుందని ఆశ పడిన వారికి నిరాశే ఎదురవుతోంది. మూడు దశల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దరఖాస్తులను వడబోసి విభజించారు. మొదటి విడతలో స్థలమున్న వారికే ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

స్థలం లేని వారే అధికం

కరీంనగర్‌తోపాటు ఇతర మున్సిపాలిటీల్లో స్థలం లేని వారే అధికంగా ఉన్నారు. వీరంతా అద్దెకు ఉండటం, సొంతిల్లు లేని వారికి ప్రభుత్వం ఇళ్లను ఇస్తుందని పేద, మధ్య తరగతి ప్రజలు భావించారు. తీరా జాబితాలు తయారు చేసి వేరు చేయడంతో ఇప్పట్లో పక్కా ఇళ్లు లేనట్లుగా భావించాల్సి వస్తుందని చెబుతున్నారు. నగరంలో పలు చోట్ల గుడిసెల్లో నివాసం ఉంటున్నారు. వీరికి స్థలం లేకపోవడంతో అర్హులైనా అర్హులు కాని లెక్కల్లోకి వచ్చారు. కనీసం డబుల్ బెడ్ రూంలో వసతి కల్పించాలనే డిమాండ్ వస్తోంది. అద్దెకు ఉన్న వారి పరిస్థితి అలాగే తయారైంది. అద్దెలు భారీగా పెరుగుతుండగా కనీసం ప్రభుత్వమైనా అవకాశం ఇస్తుందని భావించినా ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. పట్టణాల్లో పక్కా ఇళ్లు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మూడు దశల్లో ఎంపిక

సొంతంగా ఇంటి స్థలం ఉండి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్-1 విభాగం కింద గుర్తించారు. సర్వే సమయంలో ఆ స్థలాన్ని జియో ట్యాగింగ్ చేశారు.

సొంత స్థలం లేని వారిని ఎల్-2 జాబితాలో చేర్చారు. వారికి స్థలంతోపాటు నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయిస్తారు.

అద్దెకున్నవారు, సొంత ఇల్లు ఉండి ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్-3 కింద జాబితాలో ఉంచారు.

# మార్కెట్‌కు రాని కందులు

గంగాధర, మార్చి 6 ఆశించిన పెట్టుబడులు రాని కారణంగా కొన్నేళ్లుగా రైతులు కందిసాగుపై విముఖత చూపుతున్నారు. ఈ సీజన్‌లో జిల్లాలోనే గంగాధరలో ఎక్కువ విస్తీర్ణంలో కంది సాగైంది. అయినా కందుల సేకరణకు అధికారులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. గంగాధర మండలంలోని మార్కెట్ యార్డులో గత నెల19న మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా డీసీఎంఎస్ వారు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 14మండలాల్లో రైతులు 897.29ఎకరాల్లో



కందిసాగు చేశారు. ఒక్క గంగాధర మండలంలోనే 411.01ఎకరాల్లో కంది సాగుచేశారు. దీనితో అధికారులు 2466.06క్వింటాళ్ల కందుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. మండలంలోని బూరుగుపల్లి, నర్సింహులపల్లి, ర్యాలపల్లి, సర్వారెడ్డిపల్లి, గంగాధర, ఇస్లాంపూర్, నాగిరెడ్డిపూర్, నారాయణపూర్, గర్షకుర్తి, గట్టుబూత్కుర్, ఒద్యారం, కురిక్యాల, ఉప్పరమల్యాల, ఆచంపల్లి, కాచిరెడ్డిపల్లి, కొండన్నపల్లి, మల్లాపూర్, వెంకంపల్లి గ్రామాల్లో 646మంది రైతులు కందిసాగు చేశారు. గతనెలలో ప్రారంభించిన కంది కొనుగోలు కేంద్రానికి రెండురోజుల క్రితం కేవలం 50క్వింటాళ్ల కందులు విక్రయానికి రైతులు తీసుకువచ్చారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాళ్‌కు రూ.7550చెల్లిస్తున్నారు.

ఇవేం కొర్రీలు..

గంగాధర మండలంలో కందిసాగు రైతులు కేంద్రానికి దినుసులు తీసురావడానికి ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆయాగ్రామాల్లో తిరిగి రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లౌన్‌లో పొందుపరిచారు. అయితే మండ లంలోని రోడ్డుకు ఇవతలివైపు ఎక్కువగా పత్తి సాగుచేస్తారు. పత్తి సాగులో అంతరపంటగా కంది సాగు చేశారు. వ్యవసాయాధికారులు ఈ రైతులను పత్తిరైతు కిందనే గుర్తించి ఆన్‌లైన్‌లో పేర్లు నవెూదు చేశారు. ఇప్పుడు కందులు అమ్ముకుందామంటే మార్క్‌ఫెడ్ అధికా రులకు అందించిన లిస్టులో వీరిపేర్లు కనిపించటంలేదు. దీంతో మండలంలోని కాసారాం, గోపాల్‌రావుపల్లి, మల్లాపూర్, నాగిరెడ్డిపూర్, ఇస్లాంపూర్, వెంకంపల్లి గ్రామాల రైతులు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. లిస్టులో పేర్లు లేకపోవడంతో వ్యవసాయ కార్యాలయం చుట్టూ అధికారుల ధ్రువీకరణ కోసం తిరుగుతూనే ఉన్నారు. వ్యవసాధికారుల ధ్రువీకరణ పత్రం ఉంటేనే కందులు కొనుగోలు చేస్తామని మార్క్‌ఫెడ్ అధికారులు తెలపడంతో కందులు ఎక్కడ అమ్ముకోవాలోనని రైతులు తలపట్టుకుంటున్నారు. అదీగాక అధికారుల సర్వే ప్రకారం 2466క్వింటాళ్ల కందుల దిగుబడి రావాల్సి ఉండగా కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి ఇరవై రోజుల్లో కేవలం 50క్వింటాళ్ల కందులు మాత్రమే మార్కెట్‌కు వచ్చాయి. దీన్ని బట్టి చూస్తే ఇప్పటికే రైతుల వద్దనుంచి ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు జరిపినట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం బహిరంగా మార్కెట్లో ప్రైవేటు వ్యక్తులు క్వింటాళులకు రూ.6వేలు చెల్లిస్తుండగా ప్రభుత్వం 7550 చెల్లిస్తోంది. ఇప్పటికైనా రైతులు కందులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అధికారులు కోరుతున్నారు. మరోవైపు పత్తిపంటలో అంతర పంటగా వేసిన కంది రైతుల దినుసులను కొర్రీలు లేకుండా కొనుగోలు జరపాలని రైతులు కోరుతున్నారు.

## ప్రాచీన పునాదులపైనే ఆధునిక భాష వికాసం

సిరిసిల్ల రూరల్, మార్చి :6 : ప్రాచీన తెలుగు భాష పునాదులపైనే ఆధునిక భాష వికాసం ఆధారపడి ఉందని శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం, ప్రాచీన తెలుగువిశిష్ట అధ్యయనకేంద్రం నెల్లూరు సం యుక్త నిర్వహణలో కరీంనగర్‌లో 'తెలంగాణ ప్రాచీన వ్మాయం అవలోకనం' రెండురోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ ప్రారంభసమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మాట్లాడితేనే భాషలు మనుగడలో ఉంటాయని అందరం తెలుగులో మాట్లాడితేనే తెలుగు భాష కలకాలం వర్ధిల్లుతుందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ తొలితెలుగు కంద పద్యాన్ని గుండెల మీద వెూస్తున్న కరీంనగర్ గడ్డమీద ఈ సదస్సును నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రాచీన వ్మాయం మహెూత్కృష్టమైనదని ఈ సదస్సు వేదికగా ఆ మహాకవులను, వారి గ్రంథాలను స్మరించు కోవడం అదృష్టం అన్నారు. సదస్సు ప్రాయోజకులు, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాల కులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుభాషా వికా సానికి జరిగే కార్యక్రమం ఏదైనా నిర్వహించడానికి ప్రాచీన విశిష్టఅధ్యయనకేంద్రం నెల్లూరు ముందుంటుం దని అన్నారు. ప్రముఖ చారిత్రక పరిశోధకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి బొమ్మలమ్మగుట్టలో ఉన్నటు వంటి త్రిభాషా శాసనంలో ఉన్న పద్యాలే తెలుగు ప్రాచీన హెూదాకు ఆధారాలని వివరించారు. అందుకు కరీంనగర్‌వాసులు గర్వించాలని అన్నారు. ఈ జాతీయసదస్సులో దేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి ఔత్సాహికపరిశోధకులు సుమారుగా 70మంది తమ పరిశోధకపత్రాలను సమర్పించడానికి వచ్చారని తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రజాప్రభుత్వంలో దళారీ వ్యవస్థకు తావులేదు

ఓదెల, మార్చి 6: ప్రజా ప్రభుత్వం ఉన్నంత వరకు నియోజకవర్గం లో దళారీ వ్యవస్థకు తావు లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని శానగొండ, గొల్లపల్లిలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మిం చనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పొత్క పల్లిలో ఎస్సీ స్లాబ్ కింద రూ.18.50 లక్షల నిధులతో నిర్మిం చనున్న సీసీ రోడ్ల నిర్మా ణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి రైతుభ రోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా, ఇం దిరమ్మ భవనాలు నిర్మిస్తున్నామని తెలి పారు.

ఇందులో భాగంగానే మొదటి విడ తగా శానగొండలో ఇండ్ల నిర్మాణానికి శ్రీకా రం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, నాలుగేళ్లలో 14,000ల ఇండ్లు నియోజకవర్గానికి మంజూరవుతాయని తెలి పారు. ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఐదు లక్షలు చెల్లించి ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని తెలి పారు. కొత్తగా నిర్మించే ఇళ్లను యాప్ ద్వారా పరిశీలించిన ఇంటికి మాత్రమే చెల్లిస్తామన్నారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్ అలీ, పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్‌రెడ్డి, రజనీకాంత్, కొము రయ్య, బొంగోని శ్రీనివాస్, అంకం రమేష్, నీర్ల శ్రీనివాస్, గిరాం సాంబమూర్తి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## స్వదేశానికి తీసుకొస్తా..

ఖానాపూర్, మార్చి 6: కడెం మండలంలోని లింగాపూర్‌కు చెందిన నరేశ్, భాస్కర్, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్.. దస్తురాబాద్ మండలంలోని మున్యాలకు చెందిన రవీందర్‌లు యే డాది క్రితం ఉపాధి కోసం మలేషియా వెళ్లా రు. వీరు విజిటింగ్ వీసాతో వచ్చి పనిచేస్తూ పోలీసులకు చిక్కారు. వీరిపై కేసులు నమోదు చేసి జైలుకు



పంపించారు. ఈ విషయాన్ని వారం రోజుల క్రితం జైలు పాలైన వారి కుటుంబ సభ్యులు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ నాయక్‌కు తెలిపారు. స్పందించిన జాన్సన్ నాయక్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో బాధితుల కోసం రెండు రోజుల క్రితం మలేషియా దేశానికి వెళ్లారు. అక్కడి అధికారులతో మాట్లాడి విడుదల చేయాడానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉందని జాన్సన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు జాన్సన్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాప్రభుత్వంలో దళారీ వ్యవస్థకు తావులేదు

ఓదెల, మార్చి 6: ప్రజా ప్రభుత్వం ఉన్నంత వరకు నియోజకవర్గం లో దళారీ వ్యవస్థకు తావు లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని శానగొండ, గొల్లపల్లిలో బుధవారం పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మిం



చనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పొత్క పల్లిలో ఎస్సీ స్లాబ్ కింద రూ.18.50 లక్షల నిధులతో నిర్మిం చనున్న సీసీ రోడ్ల నిర్మా ణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి రైతుభ రోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా, ఇం దిరమ్మ భవనాలు నిర్మిస్తున్నామని తెలి పారు.

ఇందులో భాగంగానే మొదటి విడ తగా శానగొండలో ఇండ్ల నిర్మాణానికి శ్రీకా రం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, నాలుగేళ్లలో 14,000ల ఇండ్లు నియోజకవర్గానికి మంజూరవుతాయని తెలి పారు. ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఐదు లక్షలు చెల్లించి ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని తెలి పారు. కొత్తగా నిర్మించే ఇళ్లను యాప్ ద్వారా పరిశీలించిన ఇంటికి మాత్రమే చెల్లిస్తామన్నారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్ అలీ, పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్‌రెడ్డి, రజనీకాంత్, కొము రయ్య, బొంగోని శ్రీనివాస్, అంకం రమేష్, నీర్ల శ్రీనివాస్, గిరాం సాంబమూర్తి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# బూడిద కమీషన్లు రావడం లేదనే తప్పుడు ఆరోపణలు



కోల్‌సిటీ, మార్చి 6 బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి నోరు అదుపులో పెట్టుకోవాలని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు కందుల సతీష్, రాజ్‌కు మార్, హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎన్‌టీపీసీ యాష్ పాండ్ పరిసర ప్రాంతాలైన లక్ష్మీపురం, ఎల్కలపల్లి గేట్, గుంటూ రుపల్లి, ఎల్కలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎఫ్‌సీఐలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై కౌశిక హరి వ్యాఖ్యలను ఖండించారు. పార్టీలు మార్చే కౌశిక హరికి ఎమ్మెల్యే గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక లారీ ట్రిప్పు మీద నాయకులు వేలకు వేలు దండుకున్నారని, బూడిద కమీషన్లు వస్తే హరి మాట్లాడలేదని, ఇప్పుడు కమీషన్లు రావడం లేదనే అసత్య ఆరోపణలు చేస్తున్నాడ న్నారు. రాజ్‌ఠాకూర్ ఉచితంగా ఇటుక బట్టీలకు బూడిద సరఫరా చేయిస్తున్నాడని, దీన్ని తట్టుకోలేకే ఆరోపణలకు దిగుతున్నాడన్నారు. ఏనాడు ఎన్‌టీపీసీ ప్రభావిత ప్రాంతాల సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. నాయకులు మానాల ప్రభాకర్, దబ్బెట మల్లేష్, శ్యామ్ గౌడ్, గుండు రాజయ్య, మేకల రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

# రైతు బతుకు ఆగం

కడెం, మార్చి 6 సదర్మాట్ ఆయకట్టు రైతులు సాగు నీటికి అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వరి నాట్ల దశలో ఉండగా నీరు అధికంగా అవసరం. నీటిని నిలిపివేయడంతో పంటలు వట్టిపోతున్నాయి. కాగా.. సదర్మాట్ ఆయకట్టు పరిధిలో ఖానాపూర్‌తోపాటు, కడెం మండలంలోని మల్లన్నపేట, లింగాపూర్, సారంగపూర్, ఎలగడప, దిల్దార్‌నగర్, పెత్తార్పు, మాసాయిపేట, నచ్చన్‌ఎల్లాపూర్, ధర్మాజిపేట, కొత్తమద్దిపడగ, పాతమద్దిపడగ, లక్ష్మీసాగర్, పెద్దూర్‌తాండ, చిట్యాల, పెద్దబెల్లాల్ గ్రామాలు ఉ న్నాయి.

%ఈ గ్రామాల్లోని వ్యవసాయ భూములకు యాసంగి పంటలకు నీరు అందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో దాదాపు 12,500 ఎకరాల వరకు వరి సాగు చేశారు. నాట్లు వేసి, ప్రస్తుతం కలుపు దశకు వచ్చే సరికి ఎగువ ప్రాంతం నుంచి నీటిని నిలిపివేశారు. ప్రధానంగా ఎలగడప, పెత్తార్పు, మాసాయిపేట ప్రాంతాల్లో పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఈ గ్రామాల పక్కనే గోదావరి ఉన్నప్పటికీ నీరు అందడం లేదు.

కేసీఆర్ హయాంలో రెండు పంటలకు నీరు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వానకాలం, యాసంగి పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేవారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నా అందించడం లేదు. సదర్మాట్ అంటేనే కడెం, ఖానాపూర్ రైతుల కోసం ఏర్పాటు చేసిన ఆయకట్టు. దీనిని ప్రస్తుతం 14 కిలోమీటర్లపైన నిర్మించడం వల్ల కడెం మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతుందనేది రైతులు వాదన. ఇదిలా ఉంటే సదర్మాట్ నుంచి ప్రత్యేక కాలువను కడెం మండలానికి నిర్మించాలనే డిమాండ్ ఏళ్లుగా ఉంది. ఈ రెండు మండలాలకు సదర్మాట్ ఆయకట్టు జీవనాధారం కాగా, దీనిని పట్టించుకోకపోవడంలో ప్రస్తుత సర్కారు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఎస్సారెస్పీలో నీరు ఉండగా వారబందీ పద్ధతిన నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు.. ఇప్పుడు పూర్తిగా నీటి విడుదల చేయడం లేదు.

## గుడ్‌మార్నింగ్‌కు బదులు... జైభీం అనాలి

పెద్దపల్లి రూరల్, మార్చి 6: విద్యాబద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు పాఠాలు బోధించ కుండా జై భీం అనాలంటూ నిత్యం విద్యార్థులను వేధిస్తున్నారని, ఆ మాష్టారు వద్దంటూ విద్యార్థులు ఆందోళన చేసిన సంఘటన మండలం లోని నిట్టూరు గ్రామంలో చోటుచేసుకుంది. నిట్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించే ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ కొంతకాలంగా విద్యార్థులపట్ల వివక్ష చూపి స్తున్నాడు. విద్యార్థుల తల్లిదండ్రులు పలు మార్లు చెప్పినా వినక పోవడంతో బుధవారం విద్యార్థులు తల్లిదం డ్రులతో కలిసి పాఠ శాలకు తాళం వేశారు. పాఠశాల ఎదుట విద్యార్థులతోపాటు, తల్లిదండ్రులు బైఠాయించి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ లక్ష్మణ్‌రావు పాఠశాలకు చేరుకొని మాట్లాడినా



వినలేదు. డీఈవో మాధ వితో ఫోన్‌లో మాట్లాడారు. అయినా వినకుండా విద్యార్థులంతా పెద్ద పల్లి-జూలపల్లి వెళ్లే రోడ్డుపై బైఠాయించారు. కలెక్టర్, డీఈవో పాఠశాలకు రావాలని నినాదాలు చేశారు. ఆందోళన మూడు గంటల పాటు కొనసాగింది. డీఈవో మాధవి పాఠశాలకు చేరు కొని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఉపా?ధ్యాయుడు శంకర్ వల్ల ఇబ్బందికరంగా ఉందని ఆరోపించారు. అతడిని ఇతర పాఠశాలకు డిప్యూటేషన్ చేస్తానని, ఆందోళన విరమించాలన్నారు. డీఈవో హామీతో యథావిధిగా పాఠశాల కొనసాగింది.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి

సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్, మార్చి 6 కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని కార్మికులకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్మికులతో కలిసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతు తాము అధికారంలోకి వస్తే మున్సి పల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,



వేతనం ఇరవై ఆరు వేలకు పెంచుతామని ఏడాదిన్నర కావస్తున్నా ఇప్పటి వరకు జరగలేదన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్మికులకు మూడు సంవత్సరాల నుంచి సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనెలు ఇతర వస్తువులు ఇవ్వడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకపోవడంతో కార్మికులు వైద్య సౌకర్యాలకు నోచుకోవడం లేదన్నారు.

పీఎఫ్ నుంచి లోన్ తీసుకునే వెసలుబాటు కోల్పో యారన్నారు. సమస్యలు పరిష్కరించాలని గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయను న్నట్లు ప్రకటించారు. నాయకులు న్యాతరి రమేష్, మల్లేష్, సురేష్, లక్ష్మణ్,రాంమూర్తి, లక్ష్మీ, శ్రీనివాస్,మధు, నరసింగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, సీఐటీయు మండల నాయకులు అంబాల లక్ష్మణ్, చల్ల రాజయ్య, పాల అంజయ్య, మహేష్, కొమురయ్య, మధునయ్య తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్‌లో క్యాన్సర్ ఆపరేషన్లు

ఆదిలాబాద్, మార్చి 6 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఖరీదైన క్యాన్సర్‌కు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రిమ్స్‌లో ఆశన్న, నాందేవ్, పొచక్కలకు క్యాన్సర్ ఆపరేషన్‌లు నిర్వహించారు. పోచక్కకు ప్యాన్ క్రాటిక్ క్యాన్సర్, మిగతా ఇద్దరికి కడుపు సంబంధింత క్యాన్సర్ ఆపరేషన్లు చేశారు. ఈ ఆపరేషన్లకు రూ.8 లక్షల వరకు ఖర్చు అయ్యేవి. ఇలాంటి ఖరీదైన ఆపరేషన్లను రిమ్స్‌లో ఉచితంగా చేస్తున్నట్లు, ప్రజలకు సేవలను



వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీలో ఏడాది కాలంలో 400 ఆపరేషన్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారు హైదరాబాద్, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, వరదా వంటి ప్రాంతాలకు వెళ్లేవారని, ఇప్పుడు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన ఆపరేషన్లను చేసిన వైద్యులను రోగుల బంధువులు సన్మానించారు. ఈ సమావేశంలో రిమ్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, అంకాలజీ సర్జన్ జక్కుల శ్రీకాంత్, న్యూరో సర్జన్ విజయమోహన్, యూరాలజిస్ట్ కార్తీక్, అనస్తీషియా వైద్యులు ఇమానీ, నరేందర్, పిడియాట్రిక్ సర్జన్ దేవిదాస్ పాల్గొన్నారు.

# తమన్నా-విజయ్ వర్మ బ్రేకప్ వార్తలు.. కారణమిదేనా..?

నటి తమన్నా (%ఖుఝిఅఖుఖ్ప్ర%), నటుడు విజయ్ వర్మ ఎంతోకాలం నుంచి రిలేషన్‌లో ఉన్న విషయం తెలిసిందే. వీరిద్దరూ విడిపోయారంటూ ఆంగ్ల పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నాయి. రెండేళ్ల ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టేసి.. ఇకపై స్నేహితులుగానే ఉండాలని నిర్ణయించుకున్నారని ఆయా కథనాల్లోని సారాంశం. ఇదిలాఉండగా, తమన్నా - విజయ్ వర్మ తమ రిలేషన్‌ను కొనసాగించకపోవడానికి గల కారణం ఏమై ఉంటుందా అని అందరూ మాట్లాడుకుంటున్నారు.



ఈ క్రమంలోనే తాజాగా పలు కథనాలు తెరపైకి వచ్చాయి. కెరీర్, పెళ్లి విషయంలో వీరిద్దరి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని బీటౌన్‌లో టాక్. 35 ఏళ్ల వయసులో ఉన్న తమన్నా.. పెళ్లి చేసుకొని జీవితంలో సెటిల్ కావాలని నిర్ణయించుకున్నారని.. విజయ్ వర్మ మాత్రం అందుకు సుముఖత వ్యక్తం చేయలేదని సమాచారం. ఆయన మాత్రం ప్రస్తుతానికి కెరీర్ పైనే దృష్టి పెట్టాలనుకున్నారని ఈ క్రమంలోనే వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయని తెలుస్తోంది. అందుకే విడిపోయారని అనుకుంటున్నారు.

2023లో విడుదలైన ‘లస్ట్ స్టోరీస్ 2’ కోసం తొలిసారి కలిసి వర్క్ చేశారు తమన్నా, విజయ్ వర్మ. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో ఈ జంట బయటపెట్టింది. “నాకోసం ఒక అందమైన ప్రపంచాన్ని సృష్టించుకున్నా. నన్ను నన్నుగా అర్థం చేసుకునే విజయ్‌వర్మ ఆ ప్రపంచంలోకి వచ్చాడు. తను నన్నెంతో అర్థం చేసుకున్నాడు. అన్ని విషయాల్లో గౌరవం ఇస్తాడు” అంటూ విజయ్‌పై ఇష్టాన్ని తమన్నా బయటపెట్టారు. సినిమా ఈవెంట్స్, ఫ్యాషన్ షోలు, ఇతర కార్యక్రమాలకు వీరిద్దరూ కలిసి హాజరయ్యేవారు. దీంతో వీరిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకుంటారని అందరూ భావించారు. ఈ క్రమంలో వీరి బ్రేకప్ కథనాలు సినీ ప్రియులను ఆశ్చర్యానికి గురి చేశాయి. మరోవైపు, నెట్టింట వైరల్‌గా మారిన ఈ వార్తలపై తమన్నా, విజయ్ వర్మ స్పందించలేదు. తమన్నా ప్రస్తుతం ‘ఓదెల 2’ కోసం వర్క్ చేస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది.

# భర్త అరెస్ట్.. గోవాలోని స్థానికులపై అయేషా టకియా మండిపాటు

బాలీవుడ్ నటి, ‘సూపర్’ హీరోయిన్ అయేషా టకియా భర్త ఫర్హాన్‌ను ఇటీవల గోవా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తన భర్త తప్పు ఏమీ లేదంటూ అయేషా వరుస పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఆమె తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా గొడవకు సంబంధించిన పలు వీడియోలను షేర్ చేశారు. గోవాలోని స్థానికుల తీరుపై ఆమె మండిపడ్డారు. అక్కడి వారు గూండాల్లా వ్యవహరించారని అన్నారు.



“బెదిరింపులకు పాల్పడిన వారిపై కూడా గోవా పోలీసులు కేసు నమోదు చేశారు. దయచేసి తప్పుడు ప్రచారాలు సృష్టించవద్దు. ఈ గొడవకు సంబంధించిన అన్ని వీడియోలు చూసి గూండాలు ఎవరో మీరూ ఒక అంచనాకు రండి. ఈ కేసులో నిజమైన బాధితులు నా భర్త, కుమారుడు. వారిని నిందించడం మానండి. ఈ గొడవ గురించి తెలుసుకొని అక్కడికి చేరుకున్న పోలీసులు నా భర్తను అదుపులోకి తీసుకున్న సమయంలోనూ కొంతమంది మహిళలు తీవ్రమైన పదజాలంతో నా కుమారుడిని తిట్టారు. ఇంత అసహ్యంగా వ్యవహరించిన ఈ మహిళలు ఎవరు? వారి ప్రవర్తన సిగ్గుచేటు” అని రాసుకొచ్చారు.

గోవాలోని కండోలిం మార్కెట్ వద్ద ఫర్హాన్‌కు, స్థానికులకు మధ్య గొడవ జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఫర్హాన్‌తోపాటు మరికొంతమందిని అరెస్ట్ చేశారు. దీనిపై స్పందించిన అయేషా టకియా.. “ఇది మాకొక పీడ కల. నా భర్త, తనయుడిని అక్కడి వారు దారుణంగా అవమానించారు. బెదిరింపులకు పాల్పడ్డారు. వారి నుంచి మా అబ్బాయిని కాపాడాలనే ఉద్దేశంతో నా భర్త పోలీసులకు సమాచారం అందించాడు. తీరా చూస్తే.. పోలీసులు నా భర్తనే అరెస్ట్ చేయడం బాధాకరం” అని పేర్కొన్నారు.

# ‘ది ప్యారడైజ్’.. నాని హెయిర్‌స్టైల్‌పై స్పందించిన దర్శకుడు

వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ వరుస విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్నారు హీరో నాని. ఆయన ప్రధాన పాత్రలో శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం ‘ది ప్యారడైజ్’). ఇటీవల ఈ సినిమాలో నాని లుక్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందులో నాని గెటప్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటివరకు చూడని ఊరమాస్ లుక్‌లో కనిపించాడీ హీరో. రెండు జడలు వేసుకొని ఉన్న ఆ ఫొటోపై సోషల్ మీడియాలో పెద్ద చర్చే జరిగింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీకాంత్ ఓదెల నాని హెయిర్‌స్టైల్‌పై స్పందించారు.



నాని లుక్ వెనక ఎమోషన్ దాగిఉందని శ్రీకాంత్ ఓదెల ( అన్నారు. “దీనిగురించి ఇప్పుడే వెల్లడించకూడదు. కానీ, ఒక విషయం చెప్పాలనుకుంటున్నా.. నాని జడల వెనక నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ భావోద్వేగం దాగి ఉంది. నా చిన్నతనంలో మా అమ్మ నాకు అలానే జడలు వేసేది. ఐదోతరగతి వరకు జుట్టు అల్లి స్కూల్‌కు పంపేది. ఈ లుక్ సినిమా కథకు ఎలా కనెక్ట్ అవుతుందని మాత్రం ఇప్పుడే చెప్పను” అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో నాని గురించి మాట్లాడుతూ ప్రశంసలు కురిపించారు. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయే నటుడన్నారు. సెట్‌లోకి రాగానే పాత్రలో లీనమవుతారని చెప్పారు.

‘దసరా’ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాని - శ్రీకాంత్ ఓదెల కాంబోలో ‘ది ప్యారడైజ్’ రానుంది. తిరుగుబాటు, నాయకత్వంతో పాటు తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ ఒకేసారి విడుదల కానుంది.





# మహిళా దినోత్సవం స్పెషల్.. రీరిలీజ్‌కు సిద్ధమైన ‘ఫ్యాషన్’


: భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులను అలరించింది ‘ఫ్యాషన్’ చిత్రం. బాలీవుడ్‌లోని ఇద్దరు అగ్ర కథానాయికలు నటించిన ఈ మూవీ ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకురానుంది. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. దీంతో సినీ అభిమానులు సంబరపడుతున్నారు. బాలీవుడ్ టాప్ హీరోయిన్‌లు ప్రియాంక చోప్రా, కంగనా రనౌత) ప్రధాన పాత్రల్లో నటించిన ‘ఫ్యాషన్’.. 2008లో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. రెండు జాతీయ అవార్డులను సాధించింది. ఉత్తమ నటిగా ప్రియాంక ), ఉత్తమ సహాయనటిగా కంగనా అవార్డులు గెలుచుకున్నారు.

మేఘనామాథుర్ అనే మోడల్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. చిన్న పట్టణంలో పుట్టిన అమ్మాయి మోడల్‌గా ఎలా ఎదిగింది.. దాని తర్వాత పరిణామాలు ‘ఫ్యాషన్’లో చూపారు. ఇందులో ఎంతోమంది మోడల్స్ కూడా నటించారు. ఈ సినిమాకు ముందు వరుస పరాజయాలతో ఉన్న ప్రియాంక కెరీర్ దీని తర్వాత మలుపు తిరిగింది. విజయాలు అందుకుంది.

‘ఫ్యాషన్’ రీరిలీజ్ గురించి నిర్మాత మాట్లాడుతూ.. గొప్ప కథలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారన్నారు. “‘ఫ్యాషన్’ సినిమా గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాను రీరిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. రిలీజ్ సమయంలో వచ్చిన ఆదరణే ఇప్పుడు కూడా లభిస్తుందని ఆశిస్తున్నా” అన్నారు. ఈ మహిళా దినోత్సవం నాడు ఫ్యాషన్‌తో పాటు ‘క్వీన్’, ‘హైవే’ సినిమాలు కూడా రీరిలీజ్ కానున్నాయి.

# కొత్త సినిమా ఆరంభంలో నయనతార.. ఇదేంటి కొత్తగా అంటోన్న నెటిజన్లు

నటి నయనతాం కొత్త సినిమా ‘మూకుతీ అమ్మన్ 2’ తాజాగా ప్రారంభమైంది. చెన్నైలో ఏర్పాటుచేసిన భారీ సెట్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమం గురువారం వేడుకగా జరిగింది. దర్శకుడు సుందర్.సితోపాటు నటీమణులు నయనతార, మీనా, ఖుష్బూ, రెజీనా ఈ వేడుకలో సందడి చేశారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సాధారణంగా తన సినిమా పూజా కార్యక్రమం, ప్రమోషన్స్‌కు దూరంగా ఉండే నయనతార ఉన్నట్టుండి వేడుకలో పాల్గొనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ఆమె నమస్కరిస్తోన్న వీడియోలు షేర్ చేసిన నెటిజన్లు.. “ఆమె నయనతారేనా.. ఇదేంటి కొత్తగా” అని మాట్లాడుకుంటున్నారు.



‘మనస్సినక్కరే’ అనే మలయాళ చిత్రంతో నటిగా ఎంట్రీ ఇచ్చారు నయనతార. సుమారు 22 ఏళ్ల కెరీర్‌లో ఆమె ఎన్నో విభిన్నమైన చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ వాటి ప్రమోషన్స్‌కు మాత్రం ఆమె దూరంగానే ఉండేవారు. ప్రాజెక్ట్‌పై సంతకం చేసినప్పుడే ప్రమోషన్స్‌కు రానన్నే విషయాన్ని కూడా ఆమె టీమ్‌కు చెప్పేస్తారని ఇండస్ట్రీలో టాక్.

# కళ్లముందుకు కార్గిల్ యుద్ధం

దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఘట్టం కార్గిల్ యుద్ధం. భారత్ పాకిస్థాన్‌ల మధ్య జరిగిన ఈ యుద్ధంలో.. పాకిస్థాన్ సైన్యాన్ని తరిమి కొట్టేందుకు ‘ఆపరేషన్ సఫేద్ సాగర్’ను చేపట్టింది భారత వైమానిక దళం. ప్రస్తుతం ఈ ఘట్టాన్ని తెరకెక్కించేందుకు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సన్నాహాలు చేస్నున్నట్లు సమాచారం. ‘ఆపరేషన్ సఫేద్ సాగర్’ అనే పేరుతో వెబ్ సిరీస్‌ను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. యుద్ధ కథా నేపథ్యంలో రూపొందనున్న ఈ సిరీస్‌లో కథానాయకుడు సిద్ధార్థ్ జిమ్మీ షేర్గిల్, అభయ్ వర్మ, మిహిర్ అహూజా ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం ఏలాంటి వ్యూహాత్మక ఆలోచనలతో ముందడుగేసింది? ఇలాంటి కష్ట కాలంలో సైనిక సిబ్బంది చేసిన ధైర్య సాహసాలేమిటి? దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల జీవితాలను కళ్లకు కట్టినట్టు చూపించే కథతో ఈ సిరీస్‌ను తెరకెక్కించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం పూర్వనిర్మాణ పనుల్లో ఉన్న సిరీస్‌ను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



# గూగుల్ కృత్రిమ మేధ నిపుణులకు జుకర్‌బర్గ్ గాలం?



వాషింగ్టన్: కృత్రిమ టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ టెక్నాలజీకి ఉండే ఆదరణ అంతాఇంతా కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. సర్వం ఏఐమయమౌతుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో టెక్ కంపెనీలన్నీ అప్రమత్తమయ్యాయి. ఏఐ ఆధారిత ఉత్పత్తుల రూపకల్పనకు సిద్ధమయ్యాయి. డిమాండ్‌కు తగిన స్థాయిలో నిపుణుల సరఫరా లేకపోవటం తలనొప్పిగా మారింది. ఈనేపథ్యంలో ఇతర కంపెనీల్లోని ప్రొఫెషనల్స్‌కు గాలం వేస్తున్నాయి.తాజాగా ఫేస్‌బుక్, వాట్సప్ మాతృసంస్థ మెటా సైతం ఇతర కంపెనీల్లోని ఏఐ నిపుణులను ఆకర్షించే పనిలో పడిందని వార్తలు వస్తున్నాయి. స్వయంగా కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ పలువురికి వ్యక్తిగతంగా ఈమెయిల్స్ పంపుతున్నట్లు సమాచారం. గూగుల్‌లో కృత్రిమ మేధ విభాగం డీప్‌మైండ్‌లో పనిచేస్తున్న కీలక ప్రొఫెషనల్స్‌ను సైతం ఆయన సంప్రదించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండానే వేతనం, ఇతరత్రా ప్రోత్సాహకాలపై ఆయన వారికి హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

మెటా తమ ఏఐ కార్యకలాపాలను ముమ్మరం చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. తమ ప్లాట్‌ఫామ్‌లో వీడియో రికమండేషన్లను పూర్తిగా ఏఐతో అనుసంధానం చేయాలనుకుంటున్నట్లు చెప్పాయి. కేవలం రీల్స్ మాత్రమే కాకుండా మొత్తం వీడియోలకు ఒకే ఏఐ మోడల్‌ను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నట్లు ఇటీవల ఫేస్‌బుక్ హెడ్ టామ్ అలిసన్ వెల్లడించారు. దీనికే రికమండేషన్ వ్యవస్థను సైతం అనుసంధానిస్తామని తెలిపారు. తద్వారా యూజర్ల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్‌ను అందించడంతో పాటు ప్లాట్‌ఫామ్ స్పందన సైతం మెరుగవుతుందని వివరించారు.ఇప్పటికే రీల్స్, గ్రూప్స్, ఫీడ్ వంటి ఫీచర్ల కోసం మెటా వివిధ రకాల ఏఐ మోడల్స్‌ను ఉపయోగిస్తోంది. వీటన్నింటిలో రికమండేషన్లను ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావడంలో భాగంగా ఇటీవల అత్యాధునిక ఏఐ మోడల్స్‌ను పరీక్షిస్తోంది. కానీ, మెటాను కంప్యూటర్ చిప్‌ల కొరత వేధిస్తోంది. 2023లో 4.5 బిలియన్ డాలర్లు వెచ్చించి ఎన్వీడియా నుంచి హెచ్100 చిప్‌లను కొనుగోలు చేసింది. ఇటీవల బీ200 చిప్ విడుదలైన నేపథ్యంలో వీటినీ సమకూర్చుకునే యత్నాల్లో ఉంది.

# పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్!



దిల్లీ: బజాజ్ ఫైనాన్స్‌లో ఓ విభాగంగా ఉన్న బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్.. తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కంపెనీ తన విలువను సుమారు 9-10 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.75,000- 83,000 కోట్లు)గా అంచనా వేసుకుంటూ, అందుకనుగుణంగా వాటాల విక్రయం ద్వారా నిధులు సమీకరించాలని భావిస్తోందని ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ కోసం పలు దేశీయ, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులతో చర్చలు జరుపుతోందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

**రూ.7500 కోట్ల సమీకరణ లక్ష్యం?:** బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లో 'అప్పర్ లేయర్' కింద గుర్తింపు పొందిన సంస్థలు.. వాటిని నోటిఫై చేసిన తేదీ నుంచి మూడేళ్లలోగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కావాలన్నది ఆర్‌బీఐ నిబంధన. 16 ఎన్‌బీఎఫ్‌సీలతో అప్పర్‌లేయర్ జాబితాను ఆర్‌బీఐ 2022 సెప్టెంబరు 30న విడుదల చేసింది. ఇందులో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు టాటా సన్స్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లాంటివి ఉన్నాయి. ఈ ప్రకారంగా.. 2025 సెప్టెంబరు కల్లా ఎక్స్ఛేంజీలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ నమోదు కావాల్సి ఉంది. అందువల్లే ఐపీఓ ప్రక్రియను కంపెనీ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది.

ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.7,500 కోట్ల (90 కోట్ల డాలర్ల) వరకు సమీకరించాలని కంపెనీ భావిస్తున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ విలువను దృష్టిలో ఉంచుకుని, ఐపీఓలో పరిమితంగానే వాటా విక్రయించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ఈ నిర్ణయం ఉ ండొచ్చు. రాబోయే కొన్ని వారాల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుల ఎంపిక పూర్తి కావొచ్చు. ఈ ఐపీఓ కార్యరూపం దాలిస్తే.. బజాజ్ గ్రూపు నుంచి చాలా కాలం తరవాత ఒక సంస్థ పబ్లిక్ ఇష్యూకు వచ్చినట్లు అవుతుంది.

# మన బ్యాంకుల్లో రూ.5.3 లక్షల కోట్ల మోసాలు

దిల్లీ: గత 10 ఏళ్లలో భారతీయ బ్యాంకుల్లో రూ.5.3 లక్షల కోట్ల మేర మోసాలు జరిగినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. '2013-14 నుంచి 2022-23 మధ్య ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల్లో మొత్తం మీద 4,62,733 మోసాలు జరిగాయి. అత్యధికంగా మహారాష్ట్రలో జరగ్గా.. ఆ తర్వాతి స్థానాల్లో దిల్లీ, హరియాణ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ ఉన్నాయి. కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలోనూ మొత్తం బ్యాంకు మోసాలు 8,000-12,000 వరకు జరిగాయ'ని సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద ఆంగ్ల వార్తా సంస్థ 'మనీకంట్రోల్' దాఖలు చేసిన పిటిషన్‌కు స్పందనగా ఆర్‌బీఐ తెలిపింది. ఓ వైపు బ్యాంకుల్లో మోసాలు పెరుగుతున్నా.. అవి మాత్రం రుణ నష్టభయ నిర్వహణపైనే దృష్టి సారించాయని కేర్‌రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్ అంటున్నారు.కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారానేఆర్‌బీఐ ఇటీవలి వార్షిక నివేదికలను విశ్లేషిస్తే చాలా వరకు మోసాలు రుణాలు, కార్డులు, డిజిటల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్ పద్ధతుల్లోనే జరిగాయి. ఉదాహరణకు 2022-23లో నమోదైన 13,530 కేసుల్లో సగం వరకు (6,659) కార్డులు, నెట్ బ్యాంకింగ్‌ల్లోనే చోటుచేసుకున్నాయి. రుణాల్లో 4109 మోసాలు జరిగాయి. 2021-22లో 9,097 మోసాలు కనిపించగా.. అందులో రుణాలకు సంబంధించే 3,833 ఉన్నాయి. 3591 కేసులు కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా జరిగాయి. 2020-21లో మొత్తం 7338 మోసాలు జరగ్గా..అందులో 3476 మోసాలు రుణాల్లో కనిపించాయి. ఇక 2545 మోసాలు నెట్‌బ్యాంకింగ్, కార్డు ద్వారా చోటు చేసుకున్నాయి.ప్రజలు ఏం చేయాలంటే..మోసాల బారినపడకుండా ప్రజలు తమ కేవైసీ (వినియోగదారు సమాచారం) నిబంధనలను తెలుసుకుని, ఎప్పటికప్పుడు తమ వివరాలను అప్‌డేట్ చేస్తుండాలని ఆర్‌బీఐ తెలిపింది. ఫోన్ కాల్స్, ఎస్ఎమ్ఎస్, ఇమెయిల్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని, ఓటీపీలను బ్యాంకులు ఎప్పుడూ అడగవని.. అటువంటి సందేశాలు బ్యాంకు పేరిట వచ్చినా స్పందించొద్దని ఆర్‌బీఐ హెచ్చరించింది. బ్యాంకులూ కృత్రిమ మేధ(ఏఐ), మెషీన్



లెర్నింగ్(ఎమ్ఎల్) వంటి కొత్త సాంకేతికతపై పెట్టుబడులు పెట్టడం ద్వారా డిజిటల్ సేవలను మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

**అంతర్జాతీయ బ్యాంకు మోసాల్లో రికవరీ 2-3 శాతమే: ఇంటర్‌పోల్**

సింగపూర్: అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా జరిగిన మోసపూరిత నగదు లావాదేవీల్లో 96 శాతానికి పైగా కనిపెట్టలేకపోయారని ఇంటర్‌పోల్ అంటోంది. చట్టవ్యతిరేకంగా జరిగిన 2-3 లక్షల కోట్ల డాలర్ల లావాదేవీల్లో 2-3% మేరే రికవరీ చేసి.. బాధితులకు అప్పజెప్పినట్లు ఇంటర్‌పోల్ ఉ న్నతాధికారి ఒకరు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న చట్టవ్యతిరేక లావాదేవీలను అరికట్టడానికి 196 సభ్య దేశాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, ప్రైవేటు ఆర్థిక సంస్థలతో కలిసి ఇంటర్‌పోల్ పనిచేస్తోంది. ఈ లావాదేవీలన్నీ డ్రగ్స్, మానవ అక్రమ రవాణా, ఆయుధాలు, ఆర్థిక అవకతవకలకు సంబంధించినవేనని ఇంటర్‌పోల్ సెక్రటరీ జనరల్ జుర్గన్ స్టాక్ పేర్కొన్నారు. ఏటా 2-3 లక్షల కోట్ల డాలర్ల (దాదాపు రూ.164-246 లక్షల కోట్ల) మేర చట్టవ్యతిరేక లావాదేవీలు జరుగుతున్నాయన్న అంచనాలున్నాయని అన్నారు. లావాదేవీల పరిశీలనకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడంపై ప్రపంచవ్యాప్త బ్యాంకింగ్ సంఘాలతో చర్చిస్తున్నట్లు తెలిపారు.

# మ్యూచువల్ ఫండ్లు ఒకే రంగంలో మదుపు చేయాలంటే...

ఆర్థిక వ్యవస్థలో ప్రతి రంగమూ కీలక భూమిక పోషిస్తుంది. కొన్నిసార్లు కొన్ని రంగాలు వృద్ధి పథంలో దూసుకెళ్తుంటాయి. కాలం గడుస్తున్న కొద్దీ వాటి స్థానంలోకి కొత్తవి వస్తుంటాయి. భవిష్యత్తులో మంచి పనితీరు చూపిస్తాయనుకునే రంగాల్లో మదుపు చేసి, లాభాలు ఆర్జించే వ్యూహంతో వచ్చినవే థీమ్యాటిక్ ఫండ్లు. వీటిని సెక్టోరియల్ ఫండ్లుగానూ పిలుస్తుంటారు. వీటి గురించి తెలుసుకుందాం..కొన్ని నెలలుగా దేశీయ మార్కెట్లోకి విదేశీ నిధుల ప్రవాహం పెరిగింది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే అనేక కొత్త రంగాలూ వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వినియోగం తదితర రంగాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ సమయంలోనే థీమ్యాటిక్/సెక్టోరియల్ ఫండ్లు ఆయా రంగాల్లో తమ సత్తా చాటేందుకు వస్తున్నాయి.స్టాక్ మార్కెట్లో విస్తృతమైన అవకాశాలుంటాయి. డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్లు ఇలా అన్ని విభాగాల్లోనూ మదుపు చేస్తుంటాయి. వీటికి భిన్నంగా నిర్ణీత రంగంపైనే దృష్టి సారించేవే థీమ్యాటిక్ ఫండ్లు. వృద్ధికి అవకాశం ఉండే ట్రెండ్‌లు, పరిశ్రమలపై పెట్టుబడులు పెట్టడమే వీటి ప్రధాన లక్ష్యం.ఉదాహరణకు.. ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ శక్తికి గిరాకీ పెరిగింది. దీంతో సౌర, పవన విద్యుత్ కంపెనీలు, విద్యుత్ వాహనాల సంస్థలు, సంబంధిత కంపెనీల్లో మదుపు చేసేందుకు ప్రయత్నించవచ్చు. ఇలాంటి అవకాశాలను ఈ సెక్టోరియల్ ఫండ్లు అందిస్తాయన్నమాట.ఎవరికి అనుకూలం?ఈ ఫండ్లు ఒకే రంగానికి పరిమితం అవుతాయి. కాబట్టి, వీటిలో అధిక నష్టభయం ఉంటుంది. అన్ని వేళలా ఒకే తరహా పనితీరు చూపించకపోవచ్చు. కాబట్టి, పెట్టుబడిదారులు తమ నష్టభయం భరించే సామర్థ్యాన్ని సరిగా అంచనా వేసుకోవాలి. ఈ ఫండ్లు మదుపరుల మొత్తం పోర్ట్‌ఫోలియోలో ఒక భాగం కావచ్చు. కానీ, మొత్తం పెట్టుబడులు వీటికే కేటాయించడం సరికాదు. మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొంటున్నప్పుడు ఇవి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. కాబట్టి, వివిధ మార్కెట్ దశల్లో పెట్టుబడులు కొనసాగాలి. దీర్ఘకాలిక వ్యూహంతో, కాస్త నష్టభయం ఉన్నా ఇబ్బంది లేదు అనుకున్నప్పుడే వీటిని ఎంచుకోవాలి.వృద్ధిపై అంచనాలు..థీమ్యాటిక్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేటప్పుడు భవిష్యత్తులో వృద్ధి సాధించగలవు అని




నమ్మే రంగాలను ఎంచుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని కంపెనీల పనితీరు బాగుండకపోవచ్చు. రానున్న రోజుల్లో మంచి ప్రతిఫలాలు ఇవ్వొచ్చు. ఇలాంటి ధోరణులను గుర్తించడం కీలకం. భవిష్యత్తును అంచనా వేయలేం. కానీ, వృద్ధికి ఉన్న అవకాశాలపై కాస్త అవగాహన ఉండాలి. అప్పుడే సరైన థీమ్యాటిక్ ఫండ్లను ఎంచుకోగలం.నష్టభయం అంచనాలు..నిర్ణీత రంగం వృద్ధి సామర్థ్యం గురించి విశ్వాసం ఉన్న పెట్టుబడిదారులకు థీమ్యాటిక్ ఫండ్లు అనుకూలంగా ఉంటాయి. మీరు నిర్ణీత పరిశ్రమను దగ్గరగా పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ఈ ఫండ్లు అందరికీ సరిపోకపోవచ్చు. ప్రత్యేకించి బ్యాలెన్స్‌డ్, తక్కువ అనిశ్చితి ఉండే పోర్ట్‌ఫోలియోల కోసం చూస్తున్న వారు వీటిలో మదుపు చేయొద్దు. ముందుగా మీరు ఎంత మేరకు నష్టభయం భరించగలరనేది అర్థం చేసుకోండి.

థీమ్యాటిక్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేప్పుడు పాటించాల్సిన సూత్రం.. అవగాహనతో కొంచెం పరిశోధన.. ప్రామాణిక సూచీలకు మించి రాబడిని ఆర్జించే శక్తి ఉన్న ఫండ్లను ఎంచుకోవడానికి ఇది తోడ్పడుతుంది. దేశ ఆర్థిక వృద్ధిలో భాగమై, ప్రతిఫలాన్ని అందుకునేందుకు థీమ్యాటిక్ ఫండ్లు ఒక మార్గంగా చెప్పొచ్చు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేటప్పుడు పూర్తి అవగాహనతో నిర్ణయం తీసుకోవాలన్న విషయాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దు.

# జీడీపీలో 2% వెచ్చిస్తే 1.1 కోట్ల ఉద్యోగాల సృష్టి



దిల్లీ: భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విలువలో 2 శాతాన్ని నేరుగా ప్రజా సంరక్షణ సేవలపై వెచ్చించడం వల్ల 1.1 కోట్ల ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉ ంటుందని, ఈ ఉద్యోగాల్లో 70% వరకు మహిళలకే లభిస్తాయని ఫిక్కీ లేడిస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) రూపొందించిన ఓ నివేదిక వెల్లడించింది. భారత్‌లో సంరక్షణ సేవల రంగంలో మార్పునకు ప్రధానంగా 5 అంశాలు- సెలవుల విధానాలు, సంరక్షణ సేవలకు రాయితీలు, సంరక్షణ మౌలిక వసతులపై పెట్టుబడులు, సంరక్షణ సేవల సిబ్బందికి నైపుణ్యాల శిక్షణ, నాణ్యతా విధానాలపై దృష్టి సారించాలని నివేదిక సూచించింది. 'ప్రసూతి సెలవులు, మాతృత్వ- పితృత్వ సెలవు విధానాల్లో సవరణ, సంరక్షణ పని ప్రోత్సాహక సెలవు, సులభ పని విధాన ఎంపిక అవకాశాలు' తదితరాల కోసం ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు ఆర్థిక సహకారం అందించే అంశాన్ని కార్మిక, ఉద్యోగకల్పన మంత్రిత్వ శాఖ పరిశీలించాలి. దీని వల్ల ఉద్యోగ యాజమాన్య సంస్థలు లింగ వ్యత్యాసాలు లేని సంరక్షణ పని సెలవు విధానాన్ని పాటించేలా, సులభ పని విధాన అవకాశాలను కల్పించేలా ప్రోత్సహించినట్లు అవుతుందని ఎఫ్ఎల్ఓ వివరించింది. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ సంఘాల మధ్య సమన్వయం అవసరమని తెలిపింది. '2030 కల్లా సంరక్షణ సేవల రంగం 47.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగలదని అంతర్జాతీయ కార్మిక సంస్థ చెబుతోంది. ముఖ్యంగా భారత్ విషయానికొస్తే.. జీడీపీలో 2 శాతాన్ని ఈ రంగంపై వెచ్చిస్తే 1.1 కోట్ల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇందులో సుమారు 70 శాతం వరకు మహిళలకే లభిస్తాయ'ని నివేదిక తెలిపింది. భారత్‌లో సంరక్షణ సేవల రాయితీలు, ప్రోత్సాహకాలు మిషన్ శక్తి లాంటి ప్రభుత్వ పథకాల ద్వారా అందిస్తున్నారు. మహిళల భద్రత, సాధికారికతే లక్ష్యంగా మిషన్ శక్తి పథకం పనిచేస్తోంది. ఈ పథకాలను విస్తరించడం వల్ల శిశు సంరక్షణ, వృద్ధుల సంరక్షణ, దీర్ఘకాల సంరక్షణ సేవలకు విస్తృత ఆర్థిక సహకారం లభించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం ఉంటుంది. చెల్లింపుల సంరక్షణ సేవల ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. ఈ రంగాన్ని క్రమబద్ధీకరించాలని, వ్యవస్థీకరించాలని నివేదిక సూచించింది. ఈ రంగంలో మరింత మంది నైపుణ్య సిబ్బంది అవసరమని, మరిన్ని విధానాలు, సహేతుక నిబంధనలు అవసరమని తెలిపింది.

# కొత్తగా ఉద్యోగంలో చేరారా? ఈ ఆర్థిక తప్పులు చేయొద్దు

కొత్తగా ఉద్యోగంలో చేరినవారు ఆర్థికంగా ఎదగడానికి కొన్ని తప్పులను నివారించాలి. అవేంటో ఉద్యోగంలో చేరడం జీవితంలో ఓ గొప్ప మైలురాయి. ప్రతినెలా కొంత నిర్దిష్ట మొత్తంలో సంపద చేతికందుతుంది. దీంతో సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లభిస్తుంది. అయితే, ఆర్థికంగా ఎదగడానికి పక్కా ప్రణాళిక అవసరం. లేదంటే తెలియకుండానే కొన్ని తప్పులు జరిగి పోతాయి. ఫలితంగా సొంతిల్లు, వాహనం, వివాహం, పిల్లల ఖర్చులు, పదవీ విరమణ వంటి పెద్ద లక్ష్యాల కోసం నిధులను సమకూర్చుకోవడం ఇబ్బందిగా మారుతుంది.బడ్జెట్‌ను నిర్లక్ష్యం చేయడం..కొత్త ఉద్యోగులు చేసే అత్యంత సాధారణ తప్పులలో ఒకటి బడ్జెట్‌ను రూపొందించడంలో నిర్లక్ష్యం చేయడం. ఆదాయం, వ్యయాలపై స్పష్టమైన అవగాహన లేకుండా అతిగా ఖర్చు చేయడం ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. వేతనం, ఏవైనా అదనపు ఆదాయ వనరులతో సహా మొత్తం మీ నెలవారీ ఆదాయాన్ని అంచనా వేయండి. ఆపై, అద్దె, యుటిలిటీలు, కిరాణా సామగ్రి, రవాణాతో సహా అన్ని ఖర్చుల జాబితాను సిద్ధం చేయండి. బడ్జెట్‌ను రూపొందించడం వల్ల ఆర్థిక వ్యవహారాలను మరింత సమర్థంగా నిర్వహించొచ్చు.పొదుపు లక్ష్యాలను విస్మరించడం..ఉద్యోగంలో చేరిన మొదట్లో నివారించాల్సిన మరో తప్పు పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం. చాలా మంది కొత్త ఉద్యోగులు భవిష్యత్తు లక్ష్యాల కోసం డబ్బును కేటాయించకుండానే.. తక్షణ ఖర్చులను కవర్ చేయడంపై మాత్రమే దృష్టి పెడతారు. అత్యవసర నిధిని నిర్మించుకోవాలి. పదవీ విరమణ కోసం మదుపు చేయాలి. ఇలాంటి ప్రధాన ఖర్చుల కోసం ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ప్రతినెలా ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు కోసం కేటాయించాలి.లైఫ్ స్టైల్ అప్‌గ్రేడ్‌లపై అధిక ఖర్చు..

ఉద్యోగంలో చేరిన కొత్తలో తరచూ రెస్టారంట్లకు వెళ్లడం, గ్యాడ్జెట్లు కొనడం, లగ్జరీ అపార్ట్‌మెంట్‌లో ఉండడం వంటి జీవనశైలి ఖర్చులకు అధికంగా వెచ్చిస్తుంటారు. ఇవి అప్పుడప్పుడైతే ఫరవాలేదు. కానీ, అలవాటుగా మారితే మాత్రం ఆర్థిక పరిస్థితి త్వరగా దెబ్బతింటుంది. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఆటంకం కలుగుతుంది. కోరికల కంటే అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదాయంలో కొంత భాగాన్ని ఇలాంటి ఖర్చుల కోసం కేటాయించుకుంటే ఫరవాలేదు.రుణ చెల్లింపును నిర్లక్ష్యం చేయడం..విద్యా రుణాలు, క్రెడిట్ కార్డ్ బాకీలు లేదా ఇతరత్రా అప్పుల వంటివి ఇప్పటికే ఉంటే.. వాటిని తీర్చడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. లేదంటే వడ్డీ భారం పెరుగుతుంది. ఇది ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తుంది. ప్రతి నెలా ఆదాయంలో కొంత భాగాన్ని రుణ చెల్లింపుల కోసం పక్కన పెట్టాలి. అధిక వడ్డీ అప్పులను ముందుగా తీర్చేయాలి.ముందస్తు బీమా కవరేజీ..చాలా మంది కొత్త ఉద్యోగులు బీమా ప్రాముఖ్యతను విస్మరిస్తారు. ఆరోగ్య, జీవిత బీమా చాలా ముఖ్యమని గుర్తించాలి.

# వెజిటబుల్ వయాగ్రాలా 'బీట్‌రూట్'?



బీట్‌రూట్.. వెజిటబుల్ వయాగ్రాలా పని చేస్తుందని నెట్టింట ప్రచారం జరుగుతున్నది. స్త్రీ, పురుషుల లైంగిక సామర్థ్యాన్ని ఇది పెంపొందిస్తుందన్న వార్త వైరల్ కావడంతో ఆస్ట్రేలియా సూపర్ మార్కెట్లలో బీట్‌రూట్ కొరత ఏర్పడిందట. యూకేలో టీవీ డాక్టర్ మేఖేల్ మోస్లో బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని చెప్పాడంటూ ఓ వార్త వైరల్‌గా మారింది.

వాస్తవం: బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని డాక్టర్ మోస్లో చెప్పినట్టు కానీ, శాస్త్రీయంగా ఆ విషయం రుజువైనట్టు కానీ ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. బీట్‌రూట్‌లో విటమిన్ బీ, సీ, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. రక్త ప్రసరణకు ఇవి బాగా దోహదపడతాయి. బీట్‌రూట్ కామోద్దీపనగా పనిచేస్తుందని రోమన్లు నమ్ముతారు. అక్కడ వారు అందుకోసమే బీట్‌రూట్ రసాన్ని సేవిస్తారట. అయితే మనం బీట్‌రూట్ తిన్నప్పుడు, బ్యాక్టీరియా, ఎంజైమ్‌లతో కూడిన రసాయన ప్రతి చర్యలు బీట్‌రూట్‌లోని నైట్రేట్‌ను నైట్రేట్‌గా, తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విస్తరించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది లైంగిక సామర్థ్యంపై సానుకూల ప్రభావం చూపొచ్చు.

# ఈ డ్రింక్‌తో రోజు ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం



: మనం రోజును ఎలా ప్రారంభించామనే దానిపై మిగిలిన రోజంతా మనం ఎంత ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండగలమనేది ఆధారపడి ఉంటుంది. ఈ నిబంధన అందరికీ వర్తించినా ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించే వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. రాత్రంతా విశ్రాంతి తీసుకున్న అనంతరం రోజంతా మన పనులు చేసుకునేందుకు మన శరీరానికి అత్యవసర విటమిన్లు, పోషకాలు అవసరం.

దీనికోసం ఉదయాన్నే నిర్దిష్ట ఆహారాలు, పానీయాలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ జాబితాలో ఉండాల్సిన అద్భుతమైన పానీయం ఎండు ద్రాక్ష నీరు. ఈ అద్భుత పానీయం పలు ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ కిస్‌మిస్‌లు నానబెట్టిన నీరు తాగితే రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడపవచ్చని అంటున్నారు.

ఎండు ద్రాక్ష నీరు తాగడం ద్వారా గ్యాస్, కడుపుబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను నివారించవచ్చు. జీర్ణశక్తి సాఫీగా సాగేందుకు ఈ పానీయం ఉపకరిస్తుంది. చర్మ సంరక్షణకూ ఈ పానీయం పనిచేస్తుందని అంటున్నారు. విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉండటంతో ఎండు ద్రాక్ష నీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్ష నీటితో ఆరోగ్య ప్రయోజనాలు పరిశీలిస్తే..

# ఈ జాగ్రత్తలు పాటిస్తే వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు



వేసవికాలం మొదలైందో లేదో రాష్ట్రంలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రానున్న రోజుల్లో భానుడి భగభగలు మరింత పెచ్చుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మండే ఎండలంటే అందరికీ భయమే! ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వల్ల వృద్ధులకు ప్రమాదం పొంచి ఉన్నది.

వయసు పైబడటంతో వారి శరీరంలో వేడిని నియంత్రించే సామర్థ్యం క్రమంగా తగ్గుతుంది. దీంతో వాళ్లు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతమాత్రాన ఆందోళన చెందాల్సిన పనిలేదు. సరైన జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు.

వేడి వాతావరణంలో శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా చూసుకోవాలి. దాహంగా అనిపించకపోయినా, తరచూ ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి. కాఫీలు తగ్గించాలి. మద్యపానానికి దూరంగా ఉండాలి. ఇవి నిర్జలీకరణానికి కారణం అవుతాయి.

వృద్ధుల్లో%శా% ముఖ్యంగా గుండె, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, నీటిని పరిమితంగా తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నవారు.. వేసవిలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్న సమయాల్లో ఇంటిపట్టున ఉండటం మంచిది. అత్యవసరమై బయటికి వెళ్లాల్సి వస్తే.. గాలి తగిలేలా వదులు దుస్తులు ధరించాలి, గొడుగు నీడన నడవాలి.

మధ్యాహ్నం ఏసీ, కూలర్ వాడటం మంచిది. అవకాశం లేనివాళ్లు గదిలో ఫ్యాన్‌గాలి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. తడి టవల్ వాడటం వల్ల.. ఫ్యాన్ నుంచి వచ్చే వేడిగాలి కొంత చల్లబడుతుంది.

బయటికి వెళ్లినప్పుడు వదులుగా ఉండే, లేత రంగు దుస్తులను ధరించాలి. వెడల్పు అంచులతో ఉన్న టోపీలు పెట్టుకుంటే.. ఎండ నుంచి రక్షణ లభిస్తుంది.

కొన్ని ఔషధాలు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. వైద్యుడిని కలిసి మీ ప్రిస్క్రిప్షన్‌లో అలాంటి మందులు ఏమైనా ఉంటే, వాటి ప్రభావం గురించి తెలుసుకోండి.

మీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి. తగు జాగ్రత్తలు తీసుకోండి.

ఆహారం విషయంలోనూ నిపుణుల సలహాలు పాటించాలి. మసాలాలు ఉండే పదార్థాలు తగ్గించడం చాలా అవసరం.

వడదెబ్బకు గురైనట్టు అనిపించినా, ఒంట్లో కలవరపాటుగా ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా?



మా పాపకు ఆర్నెల్లు. జ్వరంగా ఉందంటే పీడియాట్రిషన్ దగ్గరకు తీసుకెళ్లాం. జలుబు, దగ్గు లాంటివేం లేవు. పరీక్షలు చేస్తే యూరిన్‌లో ఇన్ఫెక్షన్ ఉందని తెలిసింది. యాంటిబయాటిక్స్ ఇస్తే జ్వరం తగ్గింది. అయినా కూడా ఇంకా వేరే టెస్టులు, స్కాన్లు చేయాలని వైద్యులు సూచించారు. చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా? సలహా ఇవ్వండి.

%మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ పాపకు యూరినల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తెలుస్తున్నది. మామూలుగా జలుబు, దగ్గుతో జ్వరం ఉన్నట్లయితే వాటికి సంబంధించిన వైరస్ కారణంగా భావించొచ్చు. కానీ, జలుబు లేకుండా జ్వరం వస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ కావొచ్చని అనుమానిస్తారు. అటువంటి సమయంలోనే మీ వైద్యుడు యూరిన్ టెస్టులు చేయించారు. యూరిన్ ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయ్యింది. అది మూత్రాశయానికే పరిమితమయ్యిందా? లేక మూత్రపిండాల వరకు పాకిందా? అనే విషయం తెలుసుకునేందుకు అల్ట్రాసౌండ్ స్కాన్ చేస్తారు. అంతేకాకుండా మూత్రనాళాలు, మూత్రపిండాలు, మూత్రాశయంలో ఏమైనా పుట్టుకతోనే నిర్మాణపరమైన లోపాలేమైనా ఉన్నాయేమో పరిశీలిస్తారు. ఇంకా ఎంసీయూజీ (మైక్చురేటింగ్ సిస్టోయూరెత్రోగ్రామ్) చేయడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఒకవేళ మూత్రపిండాల్లో తయారైన మూత్రం మూత్రనాళాల ద్వారా మూత్రాశయంలోకి చేరుతుంది.

మూత్రాశయం నుంచి మూత్రం తిరిగి మూత్రనాళాల్లోకి రాకూడదు. అలా రావడం వల్ల తరుచూ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అందుకే టెస్టులు చేస్తారు. ఇన్ఫెక్షన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో తెలుసుకునేందుకు డీఎంఎస్ఏ (డైమెర్క్యాప్టో సక్సినిక్ యాసిడ్) స్కాన్ చేస్తారు. దీనిద్వారా కిడ్నీల్లో స్కార్ ఏమైనా ఏర్పడిందా? అని తెలుసుకునేందుకు కూడా టెస్టులు చేయిస్తారు. కాబట్టి ఈ టెస్టులన్నీ చేయించడం మంచిది.

## ఈ కూరగాయలతో ఇన్‌ఫ్లమేషన్‌కు చెక్

శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (మంట, వాపు ప్రక్రియ)ను నివారించే ఆహారాలను తీసుకోవడంపై అవగాహన పెరుగుతోంది. మనం తీసుకునే ఆహారం ఇన్‌ఫ్లమేషన్‌పై పెను ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఐదు కూరగాయలు మన శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు సాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే కూరగాయల్లో ముందుగా బెల్‌పెప్పర్స్ ముందువరసలో నిలుస్తాయి. బెల్‌పెప్పర్స్‌లో విటమిన్ ఏ, విటమిన్ సీతో పాటు యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. క్యాప్సికంగా కూడా పిలిచే బెల్‌పెప్పర్స్ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి డీజనరేటివ్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

# ఫ్రూట్ VS ఫ్రూట్ జ్యూస్.. ఆరోగ్యానికి ఏది మేలు చేస్తుందంటే..!



: పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతుంటారు. అయితే అదే పనిగా ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుందని అయితే పండ్ల రసాల్లో ఫైబర్ చాలావరకూ కోల్పోతామని చెబుతున్నారు.

తాజా పండ్ల రసం తీసుకోవడం, పండును పూర్తిగా తీసుకోవడం వేర్వేరు ఫలితాలు ఇస్తాయని ప్రముఖ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ సంగీతా తివారీ వివరించారు. ఫైబర్ లేకపోవడంతో ఫ్రూట్ జ్యూస్ త్వరగా బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగేందుకు కారణమవుతుంది. పండ్ల కంటే పండ్ల రసాల్లో అధిక క్యాలరీలుండటంతో పాటు చక్కెర అధికంగా ఉంటుంది.

పండ్లలో విటమిన్స్, మినరల్స్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే పండ్ల రసాల్లో కొన్ని పోషకాలు ముఖ్యంగా విటమిన్ సీ వంటివి జ్యూస్ తయారుచేసే ప్రక్రియలో కోల్పోతామని సంగీతా తివారీ తెలిపారు. పండ్ల రసాలతో పోలిస్తే పండ్లలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావన కలిగించి అధికంగా ఆహారం తీసుకోవడాన్ని నిరోధించడంతో పాటు మలబద్ధకం నివారించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.

# ఎముకలు దృఢంగా ఉండాలంటే..!



బాల్యం నుంచి వృద్ధాప్యం వరకూ ఆరోగ్యంగా చలాకీగా ఉండాలంటే దృఢమైన, ఆరోగ్యకర ఎముకలు అవసరం. ఎముక పుష్టిని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. విటమిన్లు, మినరల్స్‌తో కూడిన సమతులాహారం తీసుకోవాలి. ఎముకలు దెబ్బతినకుండా ఉండేందుకు 50 ఏండ్ల వయసు నుంచి తరచూ బోన్ డెన్సిటీ పరీక్షలు చేయించుకోవాలి.

ఊబకాయం ఎముకలు, కీళ్లపై ఒత్తిడి పెంచడంతో బరువు అదుపులో ఉండేలా చూసుకోవాలి. సమతులాహారంతో పాటు నిత్యం వ్యాయామం చేస్తూ బరువు పెరగకుండా చూసుకోవాలి. ఇక ఆరోగ్యకర ఎముకల వృద్ధికి క్యాల్షియం అధికంగా ఉండే డైరీ ఉత్పత్తుల (పాలు, పెరుగు, వెన్న)ను తీసుకోవాలి.

వీటితో పాటు ఆకు కూరలు, కూరగాయలు, ఫోర్టిఫైడ్ సిరిల్స్, తోఫు, బాదం వంటి ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. శరీరానికి తగినంత సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. ఎముకల ఆరోగ్యానికి ఈ సూచనలు పాటిస్తే మేలు..

# గుండె ఆరోగ్యం కోసం రోజుకు ఎంత సాల్ట్ తీసుకోవాలంటే..!

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా హృద్రోగాలు అత్యధిక మరణాలకు కారణమవుతున్నాయి. గత కొన్నేండ్లుగా యువతతో పాటు పెద్దల్లో హృద్రోగాలు గణనీయంగా పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. శారీరక వ్యాయామం లేకపోవడం, ప్రాసెస్డ్ ఆహారపదార్థాలు అధికంగా తీసుకోవడం, పొగతాగడం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు వంటివి గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.



మనం తీసుకునే ఆహారం కూడా గుండెపై పలురకాలుగా పెను ప్రభావం చూపుతుంది. రోజూ అధికంగా ఉప్పు వాడకం గుండెపై ప్రభావం చూపడంతో పాటు ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. శరీరం విధులు సక్రమంగా నిర్వర్తించేందుకు సాల్ట్‌లో ఉండే సోడియం కీలకమైన మినరల్ కాగా, దీన్ని అధికంగా తీసుకుంటే బీపీ, బరువు పెరగడంతో పాటు కడుపుబ్బరం, వాపు వంటి అనారోగ్యాలకు దారితీస్తుంది. ఇది గుండె, కిడ్నీల పనితీరునూ దెబ్బతీస్తుంది. రోజుకు 2300 మిల్లీగ్రాములు అంటే 5 గ్రాములకు మించి ఉప్పు వాడకూడదని అమెరికన్ హెల్త్ అసోసియేషన్ సూచిస్తోంది.

ఇక బీపీతో బాధపడేవారు రోజుకు 1500 మిల్లీగ్రాములు మించి సోడియం తీసుకోకూడదు. అంటే రక్తపోటు బాధితులు రోజుకు ఒక టీస్పూన్ కంటే తక్కువ సాల్ట్‌ను తీసుకోవాలి. సాల్ట్‌ను తగ్గించుకోవాలంటే సోడియం తక్కువగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకోవాలి. ఆహారపదార్థాలపై లేబుల్స్‌ను పరిశీలించి సోడియం తక్కువగా ఉన్న పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. పొటాషియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. సోడియం ప్రభావాన్ని తగ్గించే పొటాషియంతో కూడిన అరటిపండ్లు, బంగాళాదుంపలు, పాలకూర, పుచ్చకాయ, బీట్రూట్ వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy